సంస్కృతం మన రాజ
భాషగా ఉండతగినదని
డాక్టర్ కట్జూ అభిభాషణ
— 2వ పేజీ

ఆంధ్రపత్రిక

పాఠశాలల్లో పిల్లలకు
మధ్యాహ్నభోజనం: ఆహార
సలహా సంఘం సిఫారు
—6వ పేజీ

THE ANDHRA PATRIKA · MADRAS. సంపుటం 41. సంచిక 95, FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO బుధవారం 7-7-1954 Reg. No. M. 1118 6 పేజీలు వెల 1 అణా.

గుంటూరు వైద్యకళాశాలలో పైతరగతులకు ప్రారంభోత్సవం

'ఎక్కువగా పండించే రాష్ట్రాలతో సంప్రతించి మాదటే వ్యవసాయ ఫలసాయాల ఎగుమతి విధానాన్ని నిర్ణయించాలి'

—మంత్రి తిమ్మారెడ్డిగారి ప్రకటన

కర్నూలు, జులై 6: దేశంలో పంటలు ఎక్కువగా పండించే రాష్ట్రాల ప్రభుత్వాలతో సంప్రదించి కేంద్ర ప్రభుత్వం తన వ్యవసాయోత్పత్తుల ఎగుమతి విధానం రూపొందించాలని శ్రీనగరులో ఈ నెల 12 వ తేదీనుంచి 18 వ తేదీవరకూ జరగనున్న అఖిలభారత వ్యవసాయ శాఖల మంత్రుల సమావేశంలో తాను పట్టుబడతానని ఆంధ్ర ప్రభుత్వ వ్యవసాయశాఖమంత్రి తిమ్మారెడ్డిగారు నేటి ఉదయం పత్రికా విలేఖరుల సమావేశంలో అన్నారు. ఆంధ్ర హైకోర్టు ప్రారంభోత్సవంలో పాల్గొని మంత్రి తిమ్మారెడ్డిగారు నేటిఉదయమే గుంటూరునుంచి ఇక్కడికితిరిగివచ్చారు.

ఈ సందర్భంలో ఆయన ఇంకా యిలా అన్నారు:

"దక్షిణ భారతంలో ఎక్కువగా పండే వేరుశనగ, మిరపకాయలు మొదలయిన పంటల విషయంలో, కేంద్రప్రభుత్వం తన ఎగుమతి విధానాన్ని రాష్ట్రప్రభుత్వాలను సంప్రదించి ...

ఆసియా, ఆఫ్రికా యూరప్ సమ్మేళనం

హైదరాబాదు, జులై 6: ఆసియా, ఆఫ్రికా, యూరోపు జాతీయులకు చెందిన అఖిలపక్ష సమ్మేళనం ఇక్కడ జులై 8, 9, తేదీలలో జరుగుతుందని హైదరాబాదు మధ్య ప్రాంతంలోని భారతీయులకు ఎన్నుకోబడిన సభ్యుడు ... ఇవాళ ప్రకటించారు.

ఆయుధాలు రవాణా చేస్తున్న ఫ్రెంచి ఇండియా పడవ స్వాధీనం

—కడలూరువద్ద సంఘటన

జాఫ్నా ప్రజలపై పోలీసు జులుం

మాహేలో పరిస్థితి

శ్రీనగర్, జమ్మూ రేడియోస్టేషన్లు

చైనాబడ్జెట్‌లో 360 కోట్లపౌన్ల మిగులు

బెంగుళూరు కొత్త అసెంబ్లీ హాలులో పార్లమెంట్ సమావేశం?

3-వ ఏడాది విద్యార్థులు ఇక మాదవిశాఖపట్టణం పోనవసరం లేకుండా ఏర్పాటు

ప్రకాశం, సంజీవయ్య ప్రభృతుల ఉద్బోధ:

2 నెలల్లో పాథాలజీ భవనం సిద్ధం

['ఆంధ్రపత్రిక' విలేఖరి]

గుంటూరు, జులై 6: ఇక్కడి ప్రభుత్వ వైద్యకళాశాలలో ఇవాళ క్లినికల్ కోర్సులకు, రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ ప్రకాశం పంతులుగారు ప్రారంభోత్సవం చేశారు.

ఇంతవరకూ, విద్యార్థులు రెండేళ్ళు యీ కళాశాలలో చదివినతరువాత, మిగతా చదువుకు విశాఖపట్నం ప్రభుత్వ వైద్యకళాశాలకు వెళ్ళవలసివుండేది. ఇక ఆ అవసరం యింతటితో తీరిపోయింది. ఇక్కడే చదువుకోవచ్చు.

ప్రార్థనానంతరం, వైద్య కళాశాల విద్యార్థినులు ముఖ్యమంత్రి ప్రకాశంగారికి, మంత్రులు విశ్వనాథం, పట్టాభి రామారావు, కోటిరెడ్డి, సంజీవరెడ్డి, సంజీవయ్య గారలకు పూలమాలలు వేశారు.

... వెళ్లవలసి వచ్చేది. ఇప్పటినుంచీ అల్లాంటిచిక్కు ఉండదు. పాథాలజీ బ్లాకు శంకుస్థాపన 1953 లో మద్రాసు ఆరోగ్యశాఖామంత్రి ఎ. బి. శెట్టి గారు జరిపారు. మరి రెండు మాసాలలో భవనం పూర్తిఅయి ప్రవేశా...

ఆరోగ్యశాఖామంత్రి ప్రసంగం

సింహళం పార్లమెంటు భారతీయప్రాతినిధ్యం

రాజ్యాంగసవరణ బిల్లుకు ఆమోదం

కొలంబో, జులై 5: సింహళ పౌరులుగా రిజిస్టరు చేయించుకొన్న భారతీయు సంతతికి పార్లమెంటులో ప్రాతినిధ్యం ఇవ్వటానికి ...

కమ్యూనిస్టు దేశాలతో గ్వాటిమాలా తెగతెంపులు

సైనిక ప్రభుత్వ నిర్ణయం

ఆంధ్రలో బార్‌కౌన్సిల్ చట్టం అమలు

ఫ్రెంచి ఇండియాలోని చారిత్రక పత్రాల తరలింపు సన్నాహం

శ్రీమతి విజయలక్ష్మికి లండన్ స్వాగతం

రాజకీయవేత్తలు సంకల్పశుద్ధితో వ్యవహరిస్తే శాంతి లభ్యమౌతుందని ప్రకటన

లండన్, జులై 6: ప్రపంచ రాజకీయవేత్తలు కలిసి కట్టుగా, సంప్రతింపులు జరపటానికి ఇష్టపడినంత కాలం శాంతిస్థాపనకు ఆటంకమవ్వదనీ, ఏవో కొన్ని సందర్భాలలో నిరాశ ఏర్పడినా, కొన్నితప్పని సరి ఆటంకాలు తటస్థించినా, మొత్తానికి శాంతి స్థాపనకు అందరూ యథాశక్తి కృషి చేస్తూనే ఉన్నారనీ, శాంతిపట్ల ఆశాంతు ఉన్నదనీ సమితి అధ్యక్షురాలు శ్రీమతి విజయలక్ష్మి పండిట్ ఇవాళ ఉద్ఘాటించారు.

ఈమె బ్రిటన్ ఆహ్వానంపై ఇక్కడ 15 రోజుల పాటు అధికార రీత్యా పర్యటన చేయడానికి వచ్చారు.

మొదటి వారం రోజులూ బ్రిటిష్ ప్రభుత్వ అతిథిగా ఉంటారు.

...

మంత్రి స్వాగతానికి అభినందనలు తెలుపుతూ, తాను ఆసియావాసిని మాత్రమే కాక, కామన్ వెల్తుకు చెందినందుకు ఎంతో గర్విస్తున్నానని విజయలక్ష్మి అన్నారు.

ఢిల్లీలో ఆంధ్రపాఠశాల భవనం

10 వ తేదీన ప్రకాశంగారి ప్రారంభోత్సవం

కర్నూలు, జులై 6: ఢిల్లీ ఆంధ్ర సంఘంవారి పాఠశాలాభవనానికి ఆంధ్ర రాష్ట్రప్రభుత్వ ముఖ్యమంత్రి శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారు ఈ నెల పదవ తేదీన శంకుస్థాపనోత్సవం జరుపుతారు.

ఈ నెల 9 10 11 తేదీలలో ముఖ్యమంత్రి ప్రకాశంగారు ఢిల్లీలో ఉంటారనుకొంటున్నారు. 18 వ తేదీన సికిందరాబాదుమీదుగా రాజధానికి తిరిగి వస్తారు.

రాజధానికి గవర్నరు రాక

... వచ్చారు. ఏప్రిల్ 27 వ తేదీన గవర్నరు కర్నూలునుంచి వాల్తేరువెళ్లారు. గుంటూరులో ఆంధ్ర హైకోర్టు ప్రారంభోత్సవం జరిగిన తరువాత నేటి ఉదయం ఇక్కడికి తిరిగివచ్చారు.

'దాదాపు 27 కోట్లమంది పిల్లలకు విద్యావకాశమే లేదు'

—లూథర్ ఇవాన్స్ హెచ్చరిక

జెనీవా, జులై 5: ప్రపంచంలోని పిల్లలు 55 కోట్లమందిలోను సగంమందికిపైగా విద్యాబోధనలభ్యంకావటం లేదనీ, 25 కోట్ల 7 లక్షల మంది పిల్లలు పాఠశాలలకు వెళ్లరనీ, సమితివిద్యా, సాంస్కృతిక వైజ్ఞానిక సంఘం డైరెక్టరు జనరల్ లూథర్ ఇవాన్స్ ...

తుంగభద్ర ప్రాజెక్టు

డా॥ కట్జూ తనిఖీకి ఏర్పాట్లు

గంటల పంచాంగం

శ్రీ జయ సం॥ ఆషాఢ శు॥ షష్ఠమి 1954 సం॥ జూలై 7 బుధవారం
శు॥ షష్ఠమి 17-58 ఉత్తర రా 6-44 వర్జ్యం 16-4 ల 17-51 కు.
శు॥ అష్టమి జూలై 8 గురువారం శు॥ అష్టమి 20-11 హస్త 9-25 వర్జ్యం 18-28 ల 20-11 కు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబునకగు దా నొరులకు నవి సేయకునికి పరాయణము పరమధర్మపథములకెల్లన్ (మహాభారతము)

శ్రీ జయ సం॥ ఆషాఢ శు॥ షష్ఠమి బుధవారం

సంస్కరణలసంఘం

ఆంధ్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో చేసిన వాగ్దానాన్ని పాలించి ఆర్థికమంత్రి విశ్వనాథంగారు లక్కరాజు సుబ్బారావుగారు అధ్యక్షులుగా భూమి సంస్కరణల కమిటీని నియమించారు. ఏ ప్రభుత్వమైనా అతిసులభంగా, అనుకున్న వెంటనే చేయగల్గిన పని విచారణ సంఘాల నియామకం. ఎప్పుడు ఏ సమస్య ఉత్పన్నమైతే అప్పుడు ఆ సమస్య పరిశీలనకు ఒక కమిటీని వేయడం ఆంధ్ర ప్రభుత్వానికి అలవాటైనది. ఒక సమస్యను వెంటనే పరిష్కరించడానికి సుముఖంగాగాని, సిద్ధంగాగాని లేనప్పుడు విచారణ సంఘాలను వేయడం ప్రభుత్వాల భిక్షాశనమని విన్‌స్టన్ చర్చిల్ ఒక సందర్భంలో అన్నారు. ఆంధ్ర ప్రభుత్వం ఆ సంప్రదాయాలనే గౌరవిస్తున్నది. విచారణ సంఘాల నియామకంలోనే గాక ఆ సంఘాల నివేదికలను అమలు చేయడంలో కూడా ఆంధ్ర ప్రభుత్వం బ్రిటిష్ ప్రభుత్వ సత్సంప్రదాయాలనే పాటిస్తున్నది. మున్ముందు ఈ సమస్యల పరిష్కారానికి ప్రయత్నించగలవారికి అవసరమగు విషయాలను, వివరాలను సేకరించిపెట్టడమే తన కర్తవ్యమని ఆంధ్రప్రభుత్వం భావిస్తున్నట్లు కన్పిస్తున్నది.

కనుకనే కమిటీల నియామకంలో కూడా తగినంత శ్రద్ధ చూపడంలేదు. మద్యపాన నిషేధ విచారణకమిటీ మొదలు భూమిసంస్కరణల కమిటీ వరకూ ఆంధ్రప్రభుత్వం నియమించిన వివిధకమిటీల సభ్యత్వాన్ని పరిశీలించితే ఈ విషయం స్పష్టమౌతుంది. ఆర్థికమంత్రి విశ్వనాథంగారు నియమించిన భూమి అమరికపు సంస్కరణల కమిటీకి అధ్యక్షుడుగా నియమింపబడినవారు ప్రముఖ విద్యావేత్త కావచ్చును; ప్రసిద్ధ న్యాయవాది కావచ్చును. భూమికి సంబంధించిన శాసనాలలో వారికి పాండిత్యం వుండవచ్చును. భూమి అమరికపు సమస్య వీటివల్ల పరిష్కారం కాదు. భూమికి సంబంధించిన వ్యవహారాలలోనూ వాస్తవిక పరిజ్ఞానం అవసరం. ఈ కమిటీలో వ్యవసాయదారులుగాని, వారి ప్రతినిధులుగాని లేరు. ఈ అయిదుగురిలో రైతుల సమస్యలను ఆకళింపు చేసుకున్నవారెందరున్నారో కూడా తెలియదు. వీరందరూ భూమి సమస్యలకు సంబంధించిన అన్ని విషయాలలోనూ నిపుణులు, ప్రవీణులు కావచ్చును. కాని ప్రవీణుల ప్రతిపాదనలు ముఖ్యంగా భూమి అమరికానికి సంబంధించినంతవరకు ఆదరణ సాధ్యం గావు. వాస్తవిక పరిస్థితులను అవగాహనం చేసుకొని, ఆవిషయాలలో అనుభవం గణించినవారినుండి వీరు సాక్ష్యం సేకరించి, ఆ సాక్ష్యాంశాలను తమ అభిప్రాయాలతో సమన్వయం చేసుకొని కమిటీవారు నివేదికను తయారు చేయవచ్చును. కమిటీ సభ్యులకు విషయాలను వివరించి, వారు నివేదికను తయారుచేయడానికి కావలసిన వివరాలను నివేదించగలవారు నివేదికను తయారుచేయడానికి సమర్థులు కారనే ప్రభుత్వ అభిప్రాయం సరిగాదు.

తరతరాలుగా వస్తున్న భూమి అమరికపు పద్ధతిని ఆషామాషీగా సంస్కరించడానికి పూనుకొన్న గ్రామ ప్రాంతాల్లో విషాద పరిస్థితులు ఏర్పడగలవు. స్వంత కమతాలకు కనిష్ఠ, గరిష్ఠ ప్రమాణాలను నిర్ణయింపవలసిన అవసరం వున్నదని అందరూ అంగీకరిస్తున్నారు. ఆ ప్రమాణాలను నిర్ణయించడానికి పూర్వం జరుగవలసిన సంస్కరణలు ఎన్నో వున్నవి. వీటి విషయం తేలపెట్టక భూమి అమరికం గురించి విచారణచేయడానికి కమిటీని నియమించడం నిరర్థకమే కాగలదు. అయితే ఈ కమిటీయే ఈ సంస్కరణలన్నింటినీ విచారించగలదని ఆర్థికమంత్రి వాదిస్తే ఈ గురుతరబాధ్యతను నిర్వహించగల శక్తి ఈకమిటీకి లభించునట్లుగా ప్రస్తుత కమిటీని విస్తృతంచేసి పునర్నిర్మించవలసి వున్నది. అది జరిగినగాని కమిటీ విచారణ నిర్విఘ్నంగా సాగదు.

ఇండియా చైనా పంచ సూత్రాలు

సెల్విన్‌లాయడ్ అభిభాషణ

లండన్, జూలై 6: "సమితి ప్రణాళిక రెండవ సూత్రంలో పొందుపరచబడిన సిద్ధాంతాలు ప్రాతిపదికగా బ్రిటన్ విదేశాంగ విధానం రూపొందించబడింది. పోతే, ఇండియా చైనాలు ఇటీవల అంగీకరించిన పంచ సూత్రాలకూ, సమితి ప్రణాళిక సూత్రాలకూ, లక్ష్యాలకూ సాధారణ సామ్యం ఉన్నట్లుతోస్తోంది" అని బ్రిటన్ విదేశవ్యవహారాల స్టేటుమంత్రి సెల్విన్ లాయడ్ ఇవాళ కామన్సుసభలో అన్నారు.

ఇండియా చైనాలు అంగీకరించిన పంచసూత్రాలకూ బ్రిటన్ విదేశవిధానంలో ఎంతవరకూ తావు ఉంటుందని లేబరు సభ్యుడు ఆర్థర్ హెండర్సన్ అడిగిన ప్రశ్నకు, సెల్విన్ లాయడ్ పై సమాధానం చెప్పారు.

చైనాతో వాణిజ్యం జరపడానికై ప్రస్తుతంలో బ్రిటన్ ఏ సంప్రదింపులూ జరపటంలేదని మరొక ప్రశ్నకు ఆయన జవాబిచ్చారు.

చైనాతో తమ వాణిజ్యం కొనసాగించే విషయమై సమితిలో ప్రస్తావన చేవలసిందని మరొకసభ్యుడు సూచన చేయగా, జెనీవా సభ ఫలితాలు తేలేవరకూ ఈ విషయం ఆపి ఉంచడం అవసరమనుకుంటున్నామని మంత్రి జవాబిచ్చారు.

త్వరలోనే ఈజిప్టుతో సంప్రతింపులు

త్వరలోనే సూయజ్ మండల సమస్యగురించి తిరిగి బ్రిటన్ ఈజిప్టుల మధ్య సంప్రదింపులు ప్రారంభం కాగలవని ఆశిస్తున్నామని సెల్విన్ లాయడ్ మరొక ప్రశ్నకు జవాబిచ్చారు.

సూయజ్ నుంచి బ్రిటిష్ దళాలు ఉపసంహరించబడితే, ఇస్రాయిలుపై దండయాత్రకు మంచి అవకాశం లభిస్తుందని ఇటీవల ఈజిప్టు ప్రభుత్వ ఉన్నతోద్యోగి ఒకరు ప్రకటనచేసినట్లు వెలువడిన పత్రికావార్తల ప్రస్తావన రాగా, ఈజిప్టు ప్రభుత్వానికి నిజంగా అలాటి ఉద్దేశ్యమున్నట్లయితే, అది చాలా గర్హనీయమైనదే అని మంత్రి అన్నారు.

తిరువన్నూరు తమిళ ప్రముఖులకు శిక్షలు

కొట్టాయం, జూలై 5: నిన్న [illegible]లో ఆరెస్టు చేయబడిన తిరువన్నూరు తమిళ కాంగ్రెసు ప్రముఖులు ముగ్గురికి ఈ జిల్లా మేజస్ట్రేటు ఇవ్వాళ 6 మాసాలు విడి ఖైదు విధించారు.

వీట్నాంతో క్షతగాత్రుల పరటాకై ఒప్పందం

ట్రూంగియా చర్చల ఫలితం

పారిస్, జులై 5: ఫ్రెంచి, వీట్మిన్, ప్రతినిధులు హానోయికి సమీపంలో ట్రూంగియా అనేచోట జరుపుతున్న సంభాషణల్లో, క్షతగాత్రులు, వ్యాధిగ్రస్తులను పరటా వేసుకునేందుకు నేడు అంగీకారం కుదుర్చుకున్నారు. మొదటిజట్టు పరటా జులై 14 వ తేదీన జరుగుతుందని వాళ్లు వెల్లడించిన సంయుక్త ప్రకటన తెలియజేసింది.

ఈ క్షతగాత్రుల పరటా అన్నది జెనీవాసమావేశపు నిర్ణయాన్ననుసరించి జరుగుతున్నదనీ, పరటా జరిగేపద్ధతులపై ఒప్పందం కుదిరిందనీ ఆ ప్రకటన తెలియజేస్తున్నది.

యుద్ధవిరమణ కోసం ఉభయసైన్యాలనూ ప్రత్యేక ప్రాంతాల్లో చేర్చే విషయమై చర్చించటమన్నది ట్రూంగియా సమావేశపు చర్చనీయాంశాల్లో రెండవ అంశం. దీనిమీద చర్చ జరిగిందీ లేనిదీ తెలియదు.

నేడు యుద్ధఖైదీల సమస్యను చర్చించినట్లు వీట్మిన్ రేడియో ప్రకటించింది. ఇంకా చర్చించవలసిన అంశాలు ఇవి అని తెలియజేసింది.

యుద్ధవిరమణను సాధించటం, ఉభయసేనలనూ చేర్చివుంచే ప్రాంతాలను నిర్ణయించటం, ఒప్పందం అమలుకు సమిష్టిసంఘాన్ని ఏర్పాటు చేయటం, జెనీవాలో సంప్రదింపులు జరుపుతున్న సైనికోద్యోగులకు కలిగిన సమస్యలు, ఇంకా చర్చించటం అవసరమని తోచిన తదితరసమస్యలు.

టోంకింగ్ రక్షణకు సన్నాహాలు

ఇండోచైనాలో ఫ్రెంచి రక్షణలను, ముఖ్యంగా టోంకింగ్ రక్షణలను బలపరిచే నిమిత్తం ఫ్రెంచి ప్రభుత్వం సాధ్యమైన చర్యలన్నీ తీసుకుంటున్నది. ఫ్రాన్సు, జర్మనీల్లో ఉన్న ఫ్రెంచి సైన్యాల్లో అత్యవసరం కానివారందరినీ వెంటనే ఇండోచైనాకు పంపించవలసిందని సేనానులకు ఆజ్ఞాపించింది. ఈ సేనలు చాలకపోతే అదనపు చర్యలు తీసుకుంటుంది. ప్రస్తుతం ఇండోచైనాలో ఫ్రెంచి రక్షణలను నిలబెట్టాలంటే కనీసం ముప్పయి, యాభైవేల సైన్యం అదనంగా కావలసివుంటుందని ఫ్రెంచి సైనికోద్యోగులు తెలియజేస్తున్నారు.

నేడు ఫ్రెంచివిమానాలు టోంకింగ్ డెల్టాలో హానోయ్ మీదికి మోహరిస్తున్న వీట్మిన్‌లమీద తీవ్రదాడులు జరుపుతున్నవి.

జూన్ నెలలో చివరి మూడురోజుల్లోనూ కలిపి వీట్నాం కీలుబొమ్మ ప్రభుత్వపు సైన్యంలోనుంచి 2 వేలమంది పారిపోయివచ్చి తమతో కలిశారని వీట్మిన్ రేడియో నేడు వెల్లడించింది.

అమెరికా భయాలు

వాషింగ్టన్, జులై 6: ఉత్తర ఇండోచైనాలో ఫ్రెంచిసేనల కోసం పంపటానికి ఏర్పాటయిన అమెరికన్ ఆయుధ సప్లయిలు వీట్మిన్‌ల చేతిలో పడతవేమోనన్న భయంతో అమెరికా రక్షణ శాఖాధికారులు ఆ ఏర్పాట్లను ఇప్పుడు తిరిగి పరిశీలిస్తున్నారు.

టోంకింగు ప్రాంతాలనుంచి ఫ్రెంచిసేనలు ఉపసంహరించుకుంటున్నందువల్ల, హైఫాంగ్ రేవుకు ఉద్దేశించబడ్డ ఆ సప్లయిలు వీట్మిన్‌లవశం కావచ్చునన్న భయం ఏర్పడ్డదని వాళ్లు తెలియజేశారు. టోంకింగు రక్షణలను నిలబెట్టటానికి ఫ్రాన్సు ఒప్పుకునేవరకూ ఉత్తర ఇండోచైనాకు ఆయుధాలుపంపే విషయమై తాము చర్య తీసుకునేదిలేదని వాళ్లు తెలియజేశారు.

అయితే దక్షిణ ఇండోచైనాకు వెళ్లే సప్లయిలుమాత్రం యథావిధిగానే వెళ్లగలవని ఆ ఉద్యోగులు తెలియజేశారు.

బళ్లారిలో 144 వ సెక్షన్

బళ్లారి, జులై 6: బళ్లారి, మోక, రూపనగుడి ఫిర్కాలలో మైసూరు ప్రభుత్వం 144 వ సెక్షన్ అమలుజరిపినందుకు అసమ్మతి తెలియచేస్తూ మద్రాసురాష్ట్ర ప్రభుత్వ మాజీ రెవిన్యూమంత్రి శ్రీ హెచ్. సీతారామరెడ్డిగారు ఇలా ప్రకటిస్తున్నారు:

"సమావేశాలనూ, ప్రదర్శనలనూ, ఊరేగింపులనూ నిషేధిస్తూ లోగడ జారీచేసిన 144 వ సెక్షన్ ఉత్తరువులను రూపనగుడి, మోక ఫిర్కాలకు కూడా వర్తింపచేయడాన్నిబట్టి ప్రభుత్వానికి యథార్థస్థితి తెలియడం లేదనుకోవలసి వస్తున్నది. బళ్లారి మైసూరులో నిష్కారణంగా కలిపివేసిన తరువాత బళ్లారి తాలూకాలనూ-బళ్లారి పట్టణంలోనూ ఆంధ్రులు చాలా సమావేశాలూ-ప్రదర్శనలు జరిపారు. అనేకసార్లు ఉద్రేకపూరిత ఉపన్యాసాలు జరిగినవి.

అయినప్పటికీ, సమావేశంవల్లగాని, ప్రసంగంవల్లగాని శాంతిభద్రతలకు ప్రమాదం యేర్పడలేదు. పౌరులు క్రమపద్ధతిలో వ్యవహరించారు. కనుక రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ సంఘానికి తమవిషయం చెప్పుకోవడానికి వీలులేకుండా అన్యాయంగా మైసూరుప్రభుత్వం యిట్టిచర్య తీసుకున్నదని ఆంధ్రులు భావించడం సహజం. ఇట్టిచర్య కారణంగా తెలుగుప్రాంతాలు కాని ప్రాంతాలలో ఆంధ్రుల అభిమానులు కూడా ఆంధ్రులను బలపరిచే అవకాశం యేర్పడుతున్నది. బ్రిటిష్‌వారి హయాములో అప్పటి ప్రభుత్వాన్ని మాలో కొందరు ధిక్కరించినా యీ విధంగా పట్టణాలు, గ్రామాలు మొదలయినవాటిలో మొత్తంగా 144 వ సెక్షన్ను అప్పటి ప్రభుత్వం అమలు జరపలేదు, పౌరస్వాతంత్ర్యాలకు ప్రమాదమేర్పడే నిబంధనలనుధిక్కరించి, వాక్‌స్వాతంత్ర్యాన్ని కాపాడుకొనే సంప్రదాయంలో యీ ప్రాంతీయులు పెరిగి పెద్దవారయినారు. అక్రమ నిబంధనల వల్ల ప్రజలకు ప్రభుత్వం పట్లగల విముఖభావం పెంపొందింది. కన్నడిగులు, తెలుగువారి మధ్య ఉద్రేక పరిస్థితులేర్పడే ప్రమాదం ఉన్నది. కాని రెడ్డిగారి ప్రాయోపవేశంవల్ల బళ్లారిలో ఉద్రేక పరిస్థితులేర్పడిన రోజులలో కూడా సభలను ఏర్పాటు చేయనిచ్చారు. ప్రజాశాంతికి ప్రమాదం ఏర్పడలేదు. మైసూరు ప్రభుత్వం యొక్క ఈఅక్రమ చర్యను ఖండించడం స్వాతంత్ర్యప్రియులందరి కర్తవ్యం.

144 వ సెక్షన్ ఉత్తరువులను ఉపసంహరించుకొని రిపబ్లిక్ రాజ్యాంగం ప్రకారం లభించే హక్కులన్నింటినీ ఈ ప్రాంతంలోని పౌరులు అనుభవించే సౌకర్యం కలగచేయవలసిందిగా మైసూరు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను."

కమ్యూనిస్టు పార్టీపై అవసరమైతే పశ్చిమపాకిస్తాన్ లోనూ నిషేధం

— కరాచీ రాజకీయ వర్గాల భావన

కరాచీ, జూలై 6: నేటిఉదయం తూర్పు బెంగాల్‌లో కమ్యూనిస్టు పార్టీ నిషేధించబడినమీదట, ఇక పశ్చిమ పాకిస్తాన్ రాష్ట్రాలలోకూడా అవసరాలనుబట్టి ఈ పార్టీపై నిషేధం విధించబడవచ్చునని ఇక్కడి రాజకీయవర్గాల ఇవాళ అన్నారు.

పాకిస్తాన్‌లో కమ్యూనిస్టులు నిలవనీడలేకుండా చేస్తామని ప్రధాని మహమదలీనుంచి, క్రింది ప్రభుత్వోద్యోగులవరకూ, కొన్ని వారాలుగా అంటూనే వున్నారు.

ఫజ్లుల్ హక్

ఢాకా, జూలై 6: తూర్పు బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి ఎ. కె. ఫజ్లుల్ హక్ ఢాకా హైకోర్టు న్యాయవాది సంఘానికి అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.

సైయద్ రహమాన్, ఎ. ఎ. సిద్దిక్ సంయుక్త కార్యదర్శులుగా ఎన్నుకోబడ్డారు.

కరాచీ, జూలై 5 ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీకి పాకిస్తాన్ శాశ్వత ప్రతినిధిగా మహమ్మద్ మీర్ ఖాన్ నియమింపబడినట్లుగా, పాక్ ప్రభుత్వం నేడు ప్రకటించింది.

ఈయన ప్రస్తుతం వాషింగ్టన్‌లో పాకిస్తాన్ మంత్రిగా ఉంటున్నారు.

ప్రస్తుతం సమితిలో పాక్ ప్రతినిధిగా ఉన్న బోఖారీ సెప్టెంబరు 30 తో బయటకు వచ్చేస్తారు. ఆయన స్థానంలో మహమ్మద్ మీర్ ఖాన్ ప్రవేశిస్తారు.

సమితి ప్రధాన కార్యాలయంలో సహాయకార్యదర్శి పదవిలో ఖాళీ ఇవ్వబడవచ్చునని కొన్ని వార్తలు తెలుపుతున్నాయిగాని ప్రభుత్వం ఈ విషయమై ప్రకటనలో పేర్కొనలేదు.

సమితి ప్రతినిధిగా ఇప్పుడు నియమించబడిన మహమ్మద్ మీర్ ఖాన్ 1937 నుంచి 1949 వరకూ హైదరాబాద్ లో పనిచేశారు. తరువాత పాకిస్తాన్‌కు వచ్చి, విదేశాంగశాఖలో చేరారు.

ఆంధ్ర [illegible] విద్యార్థి యూనియన్ కార్యాలయం జూలై 15 తేదీన గుంటూరు బ్రాడీపేట 4 వ లైనులో ఏర్పాటు చేయబడింది.

'భారతీయ సంస్కృతికి ప్రాణప్రదమైన సంస్కృతాన్ని విధిగా నేర్చుకోవాలి'

అదే మన రాజభాషగా ఉండతగినదని కేంద్ర హోం మంత్రి శ్రీ కట్జూ అభిభాషణ

గుంటూరులో సంస్కృత సమ్మేళనానికి ప్రారంభోత్సవం

సులభబోధనా పద్ధతులు కనిపెట్టాలని సలహా

(స్వకీయ విలేఖరి)

గుంటూరు, జూలై 6: "సంధ్యావందనం దగ్గరనుండి జీవితంలో ప్రతి విషయంలోను భారతీయునికి సంస్కృత భాష అవసరం. సంస్కృతభాష బాగా వస్తే భారతీయ భాషలన్నీ చాలా సులభంగా వస్తవి. ఒక్క తమిళంలో సంస్కృత పదాలు తక్కువేమోకాని మిగతా అన్ని భాషలూ సంస్కృత పదభూయిష్టమే. నేను ఆంధ్ర దేశంలో రెండు నెలలుంటే తెలుగుభాష అర్థం చేసుకోటమేకాక తెలుగులో కొంచెం మాట్లాడ గలనని నా నమ్మకం" అన్నారు భారత ప్రభుత్వ హోంశాఖా మంత్రి డా॥ కైలాసనాథ కట్జూ, యీ మధ్యాహ్నం 12 గంటలకు '[illegible]' హాలులో సంస్కృత సమ్మేళనాన్ని ప్రారంభిస్తూ ఉద్బోధించారు.

వేద ప్రవచనంతో సభ 12 గంటలకు ప్రారంభమయింది. తరువాత ఆహ్వానసంఘ అధ్యక్షులు అవధాన శిరోమణి కాశీ కృష్ణాచార్యులవారు తమ ఆహ్వానసంఘ అధ్యక్షోపన్యాసాన్ని సంస్కృత భాషలో చదివి శ్రీ మాడభూషి అనంతశయనం అయ్యంగార్ని అధ్యక్షత వహించవలసిందిగా కోరారు.

తరువాత శ్రీ అనంతశయనం అయ్యంగారు డా॥ కె. యన్. కట్జూగార్ని పరిచయం చేస్తూ, వారు నెహ్రూగారికి కుడి భుజం. సంస్కృత భాషంటే విశేష గౌరవం. ఆ భాషకు అమూల్యమైన సేవ చేస్తున్నారు. ఆ భాషతో వారికి మంచి పరిచయం కూడ వుంది. వారీ సమ్మేళనాన్ని ప్రారంభించటం, ఆంధ్రదేశంలో సంస్కృత భాషా ప్రచారానికొక శుభచిహ్నం అన్నారు.

ఈ సభకు సుప్రసిద్ధ పండితులనేకులు విచ్చేశారు. శ్రీ ఆర్. వి. రాయకృష్ణరాజా, శ్రీమతి అన్నమ్మరాజా, శ్రీరం సుబ్బారావు, వి. కో. ఆంజనేయులు, వినపాముల సీతారామయ్య, రాయప్రోలు లింగన సోమయాజులు మొదలగు ప్రముఖులేగాక గాజులపల్లి రామచంద్రశాస్త్రి, దల్లా సత్యనారాయణ శాస్త్రి, చిత్తూరు తిరువేంగళాచార్య, శ్రీనివాసాచార్య, ధర్మాల సర్వారాయ శాస్త్రి, మిత్తింటి నరసింహం, పళ్లె పూర్ణప్రజ్ఞాచార్యులు, వేదాల తిరువెంగళాచార్యులు, నోరి నరసింహ శాస్త్రి, ఓరుగంటి నీలకంఠ శాస్త్రి, మొదలగు సుప్రసిద్ధ పండితులు విచ్చేశారు.

శ్రీ కాశీకృష్ణాచార్యులవారి ఆహ్వానసంఘ అధ్యక్షోపన్యాసమును శ్రీ రాయప్రోలు లింగన సోమయాజులుగారు చదివిన తరువాత, డా॥ కె. యన్. కట్జూ గారు హిందీలో తమ ప్రసంగాన్ని చేశారు. శ్రీ వారణాసి రామమూర్తిగారు తెనుగులో అనువాదం చేశారు. డా॥ కట్జూ గారు తమ ప్రసంగంలో "నాకు తెలుగు రాదు. ఇంగ్లీషులోమాట్లాడటం నాకిష్టంలేదు. మన రాజభాష హిందీలో మాట్లాడుతాను. భారతప్రజలంతా ఒక భాష అర్థంచేసుకోటం, మాట్లాడటం ఎంతో అవసరం. మన రాజ్యాంగ సంవిధానం తయారు కాకముందు సంస్కృతం మన రాజభాష కావాలని నేను వాదించాను. చాలమంది అంగీకరించలేదు. అది మృతభాష అన్నారు. జీవభాష సంస్కృతం అని వారికి తెలియదు. రాజ్యాంగం ప్రకారం హిందీ రాజభాష అయింది. రాజభాషగా వున్నంతకాలం ఆ భాషాప్రచారం అవసరం. అయినా మనం ప్రజాస్వామ్యవాదులం అందువల్ల రాజ్యాంగంలో మార్పులు చేసుకొనే అవకాశంవుంది. ప్రజలంతా కోరితే ఏ మార్పుఅయినా చేయవచ్చు. అందువల్ల హిందీ రాజభాష అయిందికనుక, మన మీద పెత్తనం చెలాయిస్తుందని, మన మాతృభాషలన్నీ దానికి దాస్యం చేస్తవనీ భయపడకండి. తగిన ప్రచారంచేసి, సంస్కృతభాష బోధించి ప్రజలను చైతన్యవంతులుగాచేసి ప్రజలలో సంస్కృత భాషపట్ల గాఢాభిమానం కలుగచేయండి, ప్రజలంతా సంస్కృతమే రాజభాషగా వుండాలనికోరేట్టు చెయ్యండి. అప్పుడు ఆమార్పు మనం చేసుకోవచ్చు. మన మతకర్తలు, శంకరాచార్యులు, రామానుజాచార్యులు దక్షిణదేశంవారయినప్పటికి వారి కీర్తి ఉత్తరాదిన ప్రకాశింపగలిగారు. ఎందువల్ల? సంస్కృతభాషవల్లనే. భారతీయ జీవిత విధానంలో సంధ్యావందనం దగ్గరనుండి అన్ని విషయాల్లోనూ సంస్కృతం ఎంతో అవసరం. సంస్కృతం లేకపోతే భారతీయ సంస్కృతే లేకుండా పోతుంది. మన జీవితమే లేదన్నమాట. అందువల్ల సంస్కృతం మనం విధిగా నేర్చుకోవాలి. ఆ భాష కష్టమనే భయం చాలమందిలో వుంది. ఆ అపోహను తొలగించాలి. భారతీయ భాషలన్నీ సంస్కృతంనుండి వుద్భవించినవే. అందువల్ల సంస్కృత భాషవస్తే మిగతా అన్ని భాషలుసులభంగా వస్తవి. ఒక్క తమిళంలోనే సంస్కృతపదాలు కొంచెంతక్కువగా వస్తవి. మిగతా అన్నీ భాషల్లో సంస్కృతపదాలు చాల ఎక్కువ. సంస్కృతం నేర్చుకుంటే భారతదేశమంతా తిరగవచ్చు. అన్ని ప్రాంతాల గ్రామస్థులతో మాట్లాడి వారి మనోభావాలను అర్థం చేసుకోవచ్చు. నేనేకనుక ఆంధ్రదేశంలో 2 నెలలుంటే నేను తెలుగు అర్థంచేసుకోటమేకాక, మాట్లాడగలనుకూడ అని నా నమ్మకం. వంగదేశం మాచాడు. జిల్లా జిల్లాకు భాష మారుతుంది. ఆంధ్రదేశంలో కూడా అంతేనేమో! అన్ని ప్రాంతీయ భాషలు యుంటే. అందువల్ల భారతదేశానికంతకు, అందరు, అన్ని ప్రాంతాల గ్రామస్థులకు తెలిసేటట్లు మాటలాడ గలిగిన భాష, ఒక్క సంస్కృతమే. నేను ధర్మదృష్టితో, మతదృష్టితో మాట్లాడటంలేదు. కేవలం రాజకీయదృష్టితోనే మాట్లాడుతున్నాను. భారతదేశం పక్షాన ప్రపంచరంగంలో మాట్లాడాలంటే ఒక్క సంస్కృత భాషే అర్హమైనభాష. సంస్కృత భాషకు ఆ హోదా మనం కల్పించాలి. మనమంతా సంస్కృతం నేర్చుకోవాలి. సంస్కృత పండితులు సంస్కృత భాష బోధనాపద్ధతిలో సులభమైన విధానం అమలులోకి తీసుకొని రావాలి. సులభంగా సంస్కృతం బోధించగలగాలి. సులభంగా నేర్చుకునే పద్ధతులు అన్వేషించాలి. నేను చిన్నప్పుడు సంస్కృత పాఠశాలకెళ్లాను. అక్కడ సంస్కృతభాష నేర్చుకోటం చాల కష్టమయింది. నాకు అబ్బలేదు. కాని నాకు ఏబది సంవత్సరములు వచ్చినపుడు నేను జైలులో వున్నపుడు పురుషోత్తమదాసు టాండనుగారు సులభపద్ధతిలో నాకు సంస్కృతం నేర్పారు. ఎప్పుడో మరచిపోయిన సంస్కృత భాషను అప్పుడు మరల నేను నేర్చుకున్నాను. నేర్చుకొన్న కొద్ది అందులో వున్న మహిమ నాకు అవగతమవుతున్నది. ఇటీవల అయిదారేళ్ల కుర్రవాడొకడు సంస్కృతంలో అనర్గళంగా మాట్లాడటం చూచి ఆశ్చర్యపోయాను. వాడు తన తల్లితో మాతృభాష మరాఠీతో మాట్లాడుతాడు. స్నేహితులతో 'ఉర్దూ'లో మాట్లాడుతాడు. సేవకులతో హిందీలో మాట్లాడుతాడు. పెద్దవారు పాశ్చాత్య నాగరికతలో వున్న వారితో ఇంగ్లీషులో మాట్లాడుతాడు. పాశ్చాత్యదేశాల్లో 13, 14 భాషలుకూడా మాట్లాడేవారున్నారు. అన్ని భాషలు నేర్చుకుంటున్నారు. మనం సంస్కృతం నేర్చుకోలేమా? ఇచ్చట ఎందరు గొప్ప సంస్కృత పండితులు సమావేశమయినారు. వారంతా సంస్కృతం ప్రచారం చేయాలి, సులభ బోధనాపద్ధతులు కనిపెట్టి తద్వారా సంస్కృతం నేర్చుకోటం సులభం చేయాలి. ఉత్తరాదిన కొన్ని పదాలు, కొంతవ్యాకరణం కలిపిపాఠాలు తయారుచేసి సంస్కృతం నేర్పబడుతున్నది. అందువల్ల యిప్పటికి వచ్చినవారికంతా సంస్కృతం కష్టమనే అపోహ తీసెయ్యండి. సులభపద్ధతులలో నేర్పేపద్ధతులు ఏర్పాటు చేయండి. సంస్కృతం నేర్చుకోవాలి అని ప్రతినబూనండి" అన్నారు.

అధ్యక్షుని ప్రసంగం

తరువాత సభ అధ్యక్షులు శ్రీ మాడభూషి అనంతశయనం అయ్యంగారు ప్రసంగంలో కొంతసేపు ఇంగ్లీషులో ముచ్చటించి తరువాత తెనుగులో ప్రసంగించారు. చిత్తూరు సంస్కృత ప్రచారిణీ సమితివారు చేస్తున్న కృషిని వివరించి, వారు అనేకకేంద్రాలలో సంస్కృత పరీక్షలు నిర్వహిస్తున్నారనియు ఆ పరీక్షలు 8 శ్రేణులలో వుంటవనియు, మొదటిమూడు శ్రేణులలో మాతృభాషలోనే సమాధానం వ్రాయవచ్చు అనియు, 4, 5 శ్రేణులలో మాత్రం సంస్కృతంలోనే వ్రాయాలని వివరించారు. ఉత్తర హిందూస్థానంలో ప్రతి స్కూలులో సంస్కృతభాష నిర్బంధ పఠనీయ భాషగా ప్రవేశపెట్టారనియు, వారు ఉద్యోగహోదా పలుకుబడి నుపయోగించి ఆంధ్రరాష్ట్రంలోను, యితర రాష్ట్రములలో విద్యాలయాల్లో కూడ సంస్కృతం నిర్బంధ పఠనీయ భాషగా చేయుటకు, సంస్కృత పండితులకు తగు జీవితం లభింపుటకు కృషిచేయాలని విజ్ఞప్తిచేశారు. సంస్కృత భాషా ప్రచారమునకు కేంద్రప్రభుత్వం కొంతగ్రాంటుకూడ మంజూరు చేయించాలని కోరారు.

మన మాతృభాషలన్నీ సంస్కృతపదమయాలే నన్నారు. తమిళంలో నూటికి యాభైపాళ్లు, తెనుగులో నూటికి డెభైపాళ్లు, మలయాళంలో నూటికి తొంభైపాళ్లు సంస్కృతపదాలే నన్నారు. సంస్కృతభాష రానివాడు తెనుగుపండితుడుగా వుండకూడదన్నారు. సంస్కృతం బాగావస్తేనే కాని హిందీలో కూడ గొప్ప పండితుడు కాలేడన్నారు. హిందీ ప్రచారకుల్లో కొందరు సంస్కృతం రాజభాషగా వుండకూడదనటంవిచారకరమన్నారు.

"స్వరాజ్యం వచ్చిన 5 సంవత్సరాల్లోనే విదేశాలలోమన దేశం వ్యక్తిత్వం గౌరవం సంపాదించుకొన్నది. ఎందువల్ల? ఆటంబాంబులా మనకు లేవు. ఆర్థిక స్తోమతా మనకు లేదు. మనకున్నది ఒక్క సంస్కృతిమాత్రమే. చనిపోయేటప్పుడుకూడ 'రామరామ' అంటూ చచ్చిపోతున్న మనసంస్కృతిని పునరుజ్జీవింపజేసి అహింసావిధానంతో దేశ స్వాతంత్ర్యాన్ని సంపాదించి భగవద్గీత ప్రభావాన్ని మరల ప్రపంచమంతట మారుమోగించిన గాంధీజీ మన ఆర్యసంస్కృతికి ప్రపంచమంతట గౌరవస్థానాన్ని సంపాదించారు. మన మహాకావ్యాలను, ఉపనిషత్తులను యితర భాషలలోకి తర్జుమా చేస్తున్నారు. ఆ తర్జుమాల సహాయంతో మనం మన విజ్ఞాన మేమిటో తెలుసుకోడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఇతర దేశీయులు చదువుతున్నారు. "మన సాంప్రదాయం, సంస్కృతి, మనకళలు వారికి ప్రదర్శనం" చేయమని. వారికి షేక్స్‌పియరు నాటకం ప్రదర్శనం చూపిస్తాము" మన కళ వారికేమి అర్థమవుతుంది. మన కాళిదాసు నాటకం సంస్కృతంలో ప్రదర్శించలేమా?

"వాల్మీకి రామాయణానికి మించిన కావ్యంలేదు. అందుకే రామాయణ కావ్యపఠనం యిప్పటికీ సాగుతూనే వున్నది. వాల్మీకిరామాయణం చదవనివాడు భారతీయుడే కాడు. వ్యాసమహర్షి రచించిన భారతం చదివితే తప్ప ధర్మశాస్త్రం అర్థంకాదు. ప్రపంచంలో యే భాషలోనూ 'నిఘంటువు' పద్యంగాలేదు. ఒక్క సంస్కృతంలోనే అమరం వున్నది. తెలుగు భాషలో కూడ వున్నది. పాశ్చాత్యదేశాల్లో 'గ్రీక్' 'లాటిన్' భాషల్లో ఎవ్వరూ మంత్రములు చదువరు. ఒక్క భారతదేశంలోనే యిప్పటికీ సంస్కృత భాషలోనే మంత్రములు పఠింపబడుతవి. 'మనకు సకల శాస్త్రములు సంస్కృత భాషలోనే వున్నవి. అందువల్ల ఆ భాష తెలిస్తేనే గాని ఆశాస్త్రాలు, ఆ శాస్త్రాలయొక్క మహిమ వెల్లడికాదు. అందువల్ల మనలో ప్రతివారు ఒక్క సంవత్సరంలో సంస్కృతం నేర్చుకుంటాం అని ప్రతిన బూనాలి" అని ప్రబోధించారు.

శ్రీ జమ్ములమడక మాధవరాయ శర్మగారు సంస్కృత భాషలో వందన సమర్పణం చేశారు. శ్రీ వారణాసి రామమూర్తిగారి 'జనగణమన' గీతంతో నేటి కార్యక్రమం సమాప్తమయింది.

శ్రీ కొలచన కృష్ణ సోమయాజులు సంస్కృత భాషా ప్రచారానికి సంస్కృత కళాశాల స్థాపనకు రు 10,000 లు యిచ్చేదమని శ్రీ తాడేపల్లి పరమానందంగారు పరమానంద సంస్కృత ప్రచార సమితి అను పేరుతో సంస్కృతభాషా ప్రచారానికి రు 5,000 లు యిచ్చుటకు వాగ్దానము చేసినట్లు సభలో శ్రీ అనంతశయనం అయ్యంగారు ప్రకటించారు.

గోవా విముక్తికి త్వరలో తుదిపోరాటం

— గోవాకాంగ్రెస్ నిర్ణయం

బెల్గాం, జులై 6: భారత దేశంలోని పోర్చుగీసు వలస రాజ్యాల విమోచనం కోసం [illegible] తుది పోరాటం ప్రారంభించటానికి గోవా జాతీయ కాంగ్రెస్ కార్యవర్గం నిన్న నిక్కడ నిశ్చయించింది.

ఆ సంస్థ నాయకుడు పీటర్ అల్వారిస్ ఈ విషయం తెలుపుతూ, గోవా ప్రజల స్వాతంత్ర్య సమరానికి భారతదేశ రాజకీయ పక్షాలన్నిటి మద్దతూ వున్నదన్నారు. పోర్చుగల్ [illegible], బ్రిటిష్ సహాయం పొందలేక పోయినందువల్ల తన దురాక్రమణ విధానంలో ఏకాకి అయిపోయిందని కూడా ఆయన అన్నారు. తమ ఉద్యమం అహింసాత్మకంగానే వుంటుందనీ, డామన్, డయ్యూలలో కూడా ప్రారంభింపబడుతుందనీ అల్వారిస్ అన్నారు.

ప్రజాసోషలిస్టుపార్టీ ప్రముఖుడు ఎన్. జి. గోరే నిన్న నిక్కడ ఒక బహిరంగ సభలో ఉపన్యసిస్తూ గోవా ప్రజల స్వాతంత్ర్య సమరంలో భారతీయ నాయకులు కూడా పాల్గొం[illegible] గోవా [illegible] కూడా ఉద్యమాన్ని బలపరచటానికి నిశ్చయించి నందుకు వారిని ప్రశంసించారు.

ఆగ్నేయాసియాలో కమ్యూనిస్టు వ్యాప్తి నిరోధం

సింగపూరులో బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సు, ఆస్ట్రేలియాల సైనికోద్యోగుల చర్చలు

సింగపూర్ జులై 6: ఆగ్నేయాసియాలో కమ్యూనిస్టు వ్యాప్తిని నిరోధించేందుకు పశ్చిమ దేశాలు వేసుకొన్న పథకంపై బ్రిటన్, అమెరికా, ఆస్ట్రేలియా, ఫ్రాన్సు దేశాల సైనికోద్యోగులు నేడిక్కడ చర్చలు ప్రారంభించారు.

ఈ రహస్య సంప్రదింపులు 5 రోజులు జరగవచ్చునని, ఇవి గతనెల ప్రారంభంలో వాషింగ్టన్‌లో ప్రారంభమైన 5 రాజ్యాల సైనికోద్యోగ చర్చల ననుసరించినవేనని అనుకొంటున్నారు.

ఆగ్నేయాసియాలో బ్రిటిష్ కమీషనర్ జనరల్ అయిన మాల్కం మాక్డొనాల్డు కార్యాలయంవారు, ఈ సంప్రదింపులు నిత్యకృత్యాలకే సంబంధించినవేగాని, ఇండోచైనా యుద్ధవిరమణ గురించి జనీవాలో జరిగిన సమావేశానికి సంబంధించినవి కావని అన్నారు. ప్రస్తుత చర్చల ప్రథమ సమావేశానికి మక్డొనాల్డు అధ్యక్షత వహించారు. ఆగ్నేయాసియా సైనిక పరిస్థితి సమిష్టి చర్చల సందర్భంలో ప్రతి దేశము ఏమిచేయవలసి వుంటుందీ మొదలైన వివరాలు చర్చించి వుంటారని అధికార వర్గాల వారన్నారు.

ఈ సమావేశం ఫలితంగా తయారయే సిఫార్సులు, సాంకేతిక రక్షణ పథకాలు బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సు, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌ల ప్రధాన సైనికోద్యోగులు ఆగ్నేయాసియా ఒడంబడిక వ్యవస్థ నిర్మాణం విషయమై చర్చలు పునః ప్రారంభించటానికి ప్రాతిపదికగా వుంటాయని అనుకొంటున్నారు.

హాంకాంగ్ పైన కమ్యూనిస్టు ముట్టడి, లేదా మెకాంగ్ నదీ దాటి థాయ్‌లాండ్‌లోకి వీట్మిన్లు చొచ్చుకుపోవటం జరిగితే ఈ రాజ్యాలు ఏమి చేయాలో నిర్దేశించే పథకాలు ఈ సమావేశంలో చర్చింపబడుతాయనీ, దరిమిలాను వాటిని ఆయా ప్రభుత్వాలు ఆమోదింపవలసి వుంటుందనీ తెలిసింది.


శ్రీ శారదా ప్రాథమిక ఉన్నత పాఠశాల

మద్రాసు, జూలై 6: మద్రాసు (మాంబళం) లోని పై పాఠశాల "భాషాభివర్ధినీ సంఘం" ప్రారంభోత్సవం యీనెల 3 తేదీ సోమవారము జరిగెను. విద్యార్థుల బుద్ధి వికాసమునకు భగవద్భక్తి అత్యవసరమని సభాధ్యక్షత వహించిన ధర్మపుర అధీనముల ప్రధాన నిలయాధిపతులగు శ్రీ విద్వాన్ సోమసుందరం తంబిరాన్ గారు నొక్కి వక్కాణించిరి. విద్యార్థులకు మాతృదేశభక్తియు, దేశోద్ధారకుల యెడ భక్తియు, వృద్ధిపొందవలెనని సభకు విచ్చేసిన జ్ఞానసంబంధము ప్రధానకార్యదర్శి గారు ప్రబోధించిరి. విద్యార్థులు నృత్యసంగీత ప్రదర్శనములు జరిపిరి. శివగోపన్ గారు గత సంవత్సర నివేదిక చదివిరి. సుబ్రహ్మణ్యం గారి వందన సమర్పణతో మంగళగీతములతో సభ ముగిసెను.

బొంబాయిలో పెనుగాలి

పల్లెవారి గుడిసెలకు నష్టం


బొంబాయి, జులై 6: గతరాత్రి అంతా ఇక్కడ కుంభవర్షం కురిసి, ఈ తెల్లవారుఝామున గాలివెల్లువ వీచింది. గంటకు 61 మైళ్ళ వేగంతో వీచిన ఈ గాలివల్ల పల్లెవారి గుడిసెలు చాలా భాగం కొట్టుకుపోయి చాలానష్టం కలిగింది. ఈ వానా గాలివల్ల నగరజీవితం తిరిగి కష్టతరమైంది. ప్రయాణసౌకర్యాలు, కమ్యూనికేషన్లు [illegible]. పల్లపుప్రాంతాలు జలార్ణవాలయిపోయాయి. చాలాచోట్ల ఆస్తికి నష్టంకలిగినట్లు తెలిసింది. రేవులోనూ, విమానాశ్రయాలలోనూ ప్రమాదసూచక చిహ్నాలు పెట్టారు.



5-7-1954 సోమవారం ఉదయం 10 గంటలకు, ఆంధ్ర హైకోర్టు అవతరణ మహోత్సవ సందర్భానార్థం, హైకోర్టు ఆవరణలో చేరిన వేలాది ప్రజ, వర్షం కురుస్తున్నా లక్ష్యపెట్టకుండా శ్రద్ధగా, మంత్రుల న్యాయమూర్తుల ప్రసంగాలు వింటున్న దృశ్యం.



రాష్ట్రీ గవర్నరు శ్రీ సి. ఎం. త్రివేదీ, ఆంధ్ర హైకోర్టు ప్రథమ ప్రధాన న్యాయమూర్తి శ్రీ కె. సుబ్బా రావుగారిచే, ప్రమాణస్వీకారం చేయిస్తున్న దృశ్యం.



రిజర్వుదళాల గౌరవవందనాన్ని స్వీకరిస్తూ, ఆంధ్ర హైకోర్టు ప్రారంభోత్సవానికి వెడుతున్న రాష్ట్రీగవర్నరు శ్రీ సి. ఎం. త్రివేదీగారు.



ఆంధ్ర హైకోర్టును గుంటూరులో నెలకొల్పుటలో గల ప్రాధాన్యాన్ని వివరిస్తున్న రాష్ట్రీముఖ్యమంత్రి శ్రీ ప్రకాశం పంతులుగారు. వేదికపై ఆసీనులైనవారిలో భారతప్రభుత్వ హోంమంత్రి శ్రీ కైలాసనాథకట్జూ భారతప్రభుత్వ కార్మికశాఖామంత్రి శ్రీ వి. వి. గిరి, మద్రాసు హైకోర్టు ప్రధానన్యాయమూర్తి శ్రీ పి. వి. రాజమన్నారు, ఆంధ్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ కె. సుబ్బారావుగారలు, తదితరు లున్నారు.



హైకోర్టు అవతరణ సందర్భంలో క్రైస్తవ మతగురువుల పెద్దల ప్రవచనము.

కార్మికులకు ప్రావిడెంటు ఫండు

రాజలింగంగారి ఆదేశం

హైదరాబాదు, జూలై ... తోట కార్మికుల ప్రావిడెంటు ఫండును ... కార్మిక మంత్రి ఎస్. ఎస్. రాజలింగం గారు ఇవాళ ఉత్తర్వు చేశారు.

... ఏర్పాటు చేయడానికి ఇవాళ ... కార్యదర్శి ... పదిమంది కార్మికులనూ, కలుసుకున్నారు. కార్యదర్శి ప్రావిడెంటు ఫండును తీసుకోడానికి కార్మికులు ఆదుర్దాగా ఉన్నారని ఒకరేళను అందజేశారు.

యీ పరిస్థితిలో కార్మికులు ప్రావిడెంటు ఫండు సొమ్మును తీసుకోటానికి అనుమతిస్తే, ఇతర సమస్యల విషయంలో పారిశ్రామిక ట్రిబ్యూనల్ ఇచ్చిన అవార్డు విషయంలో తమ హక్కులు బలహీనం కాగలవని ప్రభుత్వం ...

హైద్రాబాద్ కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నిక

శ్రీ మల్లప్ప, శ్రీ చౌహాన్‌ల మధ్య తీవ్రపోటీ

హైదరాబాదు, జూలై 6: హైదరాబాదు ప్రదేశ కాంగ్రెసు అధ్యక్ష ఎన్నికకు దాఖలు చేసుకున్న అభ్యర్థి ... గడువు నిన్నటితో సమాప్తమైంది. శ్రీ మల్లప్ప కొల్లూరు, శ్రీ జేపీసింగ్ చౌహాన్‌లు పోటీ చేస్తున్నారు. శ్రీ మల్లప్ప కొల్లూరు ఎన్నిక ఏకగ్రీవంగా సాధించటానికి ప్రముఖులు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు.

పోటీ విరమణ ప్రయత్నాలు విఫల మవటంతోనే ఎన్నిక ప్రచారం ప్రబలింది. ఇరు వర్గాలవారూ సమావేశాలు చేస్తూ జయం తమదే నంటున్నారు.

కాంగ్రెసు సంస్థకు ... యువక నాయకత్వం అవసరమనీ, అందుకు శ్రీ మల్లప్ప కొల్లూరు సమర్థుడనీ, ప్రదేశ కాంగ్రెసు కార్యవర్గ అమోదంతోనే శ్రీ రంగారెడ్డిగారు శ్రీ మల్లప్ప కొల్లూరును బలపర్చారనీ ప్రదేశ కాంగ్రెసు సన్నిహిత వర్గాల వారంటున్నారు.

శ్రీ మల్లప్పనే గెలిపించాలని సివిల్ సప్లై ఉపమంత్రి శ్రీ సి. హనుమంతరావు ... కోరారు. (స్వ. వి.)

గుంటూరు వైద్యకళాశాలలో 3 వ ఏడు తరగతులు ప్రారంభం

(1 వ పేజీ తరువాయి)

...శిస్తున్నాము. ఈ జూలైలో మూడో ఏడు తరగతులను ప్రభుత్వంవారు ప్రారంభించగలరా అన్న శంక బయలు దేరింది. ప్రారంభించగలమని ఇవాళ ఋజువు చేశాము.

అయితే అనేక సమస్యలు ఉన్నవి. ఆసుపత్రిలో రోగులకు 225 మందికి మాత్రం పడకల ఏర్పాటు ఉన్నది. పదిమంది రోగులకు ఆసుపత్రిలో సౌకర్యం ఉంటే ఒక విద్యార్థికి కళాశాలలో ఏర్పాటు చెయ్యటానికి వీలున్నది. ఆ పరిస్థితిలో ఇక్కడ 800 మంది రోగులకు పడకలు ఉండివుండాలి. ఈ ఆసుపత్రిలోనే సౌకర్యాలు వృద్ధిచెయ్యగలిగితే బాగా నేఉంటుంది. లేనిచో పిల్లలు, ఆడవాళ్ళ ఆసుపత్రిని చేరచేస్తే బాగుంటుంది. అప్పుడు అది బోధనకు ఉపయోగపడే ఆసుపత్రి కాగలదు. రాయలసీమ ప్రాంతంలో ఒక వైద్య కళాశాల కావాలనే భావం భావమే గాదు-కావాలని అడగటంగూడా ఈ మధ్యన విశాఖపట్నంలో జరిగిన వైద్యుల సభలో నేను చూశాను. మేము దీన్ని మనస్సులో ఉంచుకుంటాము. కాని నేను చెప్పిన చిక్కులు ఉండనే వున్నవి."

వైద్యులు - గ్రామాలు

"చాలా మంది వైద్య పట్టభద్రులు ఉద్యోగాలు కావాలని వస్తున్నారు. గ్రామాల్లో ఉద్యోగాలిస్తే ఉద్యోగాలు వదిలి పోతున్నారు. ముందు రెండు, మూడేళ్లు గ్రామాల్లో వాళ్లు పనిచెయ్యాలి. లేకపోతే మనదేశం ముందుకు పోదు. సమాజనిర్మాణ కేంద్రాలలో చాలా కేంద్రాల్లో వైద్యులు లేకుండా ఉండాల్సివస్తోంది. అందువల్ల యువకులు కొంత అసౌకర్యాలకు గురిఅయినా కొంత త్యాగంచేసి గ్రామాల్లో పనిచెయ్యడానికి సంసిద్ధపడాలి. ముఖ్యమంత్రిని మూడో ఏడు తరగతులు ప్రారంభించ వలసినదిగా అర్థిస్తున్నాను."

ముఖ్యమంత్రి ప్రసంగం

ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశంపంతులుగారు మూడో ఏడు తరగతులను ప్రారంభిస్తూ తెనుగులో ఇల్లా ఉపన్యసించారు. "ఇదివరకు అంతా ఇంగ్లీషులో మాట్లాడారు. నేను నా మామూలు పద్ధతిలో వాడ్డీ కాను. వైద్యంవిషయం తెలుగులో ప్రజలకు బోధించాల్సినకాలం కాబట్టి తెనుగులోనే మాట్లాడుతాను. ఇక్కడి కథ నాకు తెలిసినంతవరకు కొన్నాళ్లక్రిందట రుక్మిణమ్మగారు చాలా శ్రద్ధ తీసుకున్నది— నన్ను బలవంతపెట్టి పనిచేయించింది. ఈ కాలేజికి ముఖ్య కారకురాలు రుక్మిణమ్మ. ఆమె అంతత్వరగా చచ్చిపోకుండా ఉండాల్సినది. చచ్చిపోవలసిన మనిషి కాదు. జస్టిస్‌పార్టీ నాయకుడు మద్రాసు చీఫ్ మినిష్టరుగా చేసిన శ్రీ పానగల్లు రాజాగారు వారు చాలా మంచిమిత్రుడు. అయన వైద్యశాఖకు, ఆరోగ్యశాఖకు చాలా సేవ చేశాడు. ఆయన ఎంత నాయకుడైనా ముఖ్యమంత్రిగా ఉయి నాక దానికి అధికారములేదని ప్రపంచానికంతటికీ తెలుసునని తెలుసుకున్నాడు. ఒకసారి జేబులోనుంచి ఒక కాగితంతీసి 'ప్రకాశం, ఇది చూడు నేను ఎల్లా పనిచేస్తున్నానో, ఇది వారాజీనామా కాగితం" అన్నాడు. ఎప్పుడు పడితే అప్పుడు రాజీనామా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నానని చెప్పాడు. అతడు చాలా పట్టుదలలో ఇండియన్ స్కూల్ ఆఫ్ మెడిసన్‌కు ఎంతో సహాయం చేశాడు."

"మా పంతులయ్య అన్నీ ముక్తసరిగా చెప్పాడు. వె చెప్పాల్సినాటిని గూడా చెప్పేశాడు. అన్నిటనీ ఎవ్వరూ చెప్పకుండానే తానే పనిచేసేసి తయారై కూర్చుంటాడు. నా స్నేహితులు ఉన్నారు-వారు నేను మంచి కలికట్టుగా వుంటాము. కలిసి కట్టుగా పాయేమనస్సు కలవాళ్ళము. రెండువాళ్లను ఒకదానిపై ఒకటి పెట్టి సిమెంటులోటో, మట్టిలోటో, మశానంలోటో అతికించాలంటే దానికి పంజిబరెడ్డి కావాలి. అయన మంచివాడు. మా ఇంజనీరు ఫ్రెడరిక్ తన పనేదో తను మాచుకుపోయేరకం. విస్తారం మాట్లాడడు. పనిచేస్తాడు. ఇంతపెద్ద హాలును, భవనాన్ని ఇంత స్వల్పకాలంలో హైకోర్టు కోసం ఏర్పాటుగా సైంప్రకాశంగా చేసిన ఇంజనీరు ఈ ఫ్రెడరిక్. మంత్రులేగాకుండా ఉద్యోగులుగూడా ఒకే దీక్షతో పనిచెయ్యబట్టే ఇంతపని జరిగింది."

కర్నూలు రాజధాని అయింది మొదలు

"కర్నూలు రాజధాని అయింది మొదలు మాకు ఇంతవరకు తిన తినకుండా. ఇదిగో ఇట్లాఓటుచేస్తా అట్లాఓటుచేస్తా అని ఎవరికివారే ఎప్పటికి పడితే అప్పుడు చెప్పుడువస్తున్నారు. గడుపుకువస్తున్నాము. ఈ మెడికల్ కాలేజిలో వన్ను ఇక్కడ పట్టుకొని, నా చేత ... చెప్పిస్తే. చీఫ్ మినిస్టర్ను కొబట్టే బాగుంటుందని చెప్తున్నారు. కాని ఈ 'చీఫ్' మినిస్టర్కు కష్టపడి ఇవ్వకుండా పనిచేస్తున్నారు. కొబట్టే మనపని గడుస్తోంది. ఇతర దేశాల్లో వైద్యకళాశాలలుమూస్తే...

నాటి బోధ్యత్యము మనస్థితి తెలుస్తుంది. మనవిగ్గర విస్తారము డబ్బులేదు"

"ఎస్. బి. పి. పట్టాభి రామారావు ఉన్నాడే ఆయన ఇదివరకు కంటె. ఇప్పుడు పండితుడు అయినాడు. ఏమీ ఎరుగనటులవుంటాడు. కాని పాపము అన్ని బాపతుల జవాబ్దారీ ఆయనమీద పడింది. తిరుపతిలో యూనివర్సిటీ పెడుతున్నాము. (పట్టాభిరామారావుగారి వంకతిరిగి—"ఆరద్లు వచ్చాయా.")

శ్రీ పట్టాభిరామారావు: "రాలేదు."

శ్రీ ప్రకాశం: అహాఁ రాలేదు. మా విశ్వనాథం అంతేలెండి. యూనివర్సిటీ వస్తుందనే చెబుతున్నారు వాళ్ళింతా. వస్తుంది. చట్టాల్లోను డబ్బు వ్యవహారాల్లోను కావలసినపని ఏదో వాళ్లు చూస్తారు. సందేహము లేదు. వాళ్ల వెంటపడి నేను పనిచేయిస్తాను. ఇప్పుడు నేను ఎందరివెంటనో పడుతున్నాను. ఈ కట్టాసుకలసి హైదరాబాదు దాకా ఆయనవెంట పోదామా అనుకుంటున్నాను. ఈ యూనివర్సిటీ వ్యవహారంలో."

నీరా

ఈ ముఖ్య నీరా అనే కొత్త దాన్ని కనిపెట్టాము. ఆ చచ్చిపోయిన శ్రీరాములులో పోతాను అని కూర్చున్నాడు ఈ స్వామీజీ. మా మంత్రివర్గం ఎలాంటిదంటే ఒక దారీ తెన్నూ ఉండదు. ఎల్లాగో అంతా కలిసి పనిచేస్తూ ఉంటాము. ఈ స్వాములవారిని ఎల్లా జీవించేట్టు చెయ్యడమా అని ఆలోచించాము.

పదిరేలమంది వృత్తిపోయిన వారికి వృత్తి కలిపించే స్కీము ఒకటి తయారవుతోంది. భారత ప్రభుత్వ ప్రతినిధుడు ఆ ప్రణాళికను పంపిస్తున్నారు."

అనంతరం స్పెషల్ ఆఫీసరు డాక్టర్ వి. జగన్నాథ రెడ్డిగారు అభివందనలు తెలిపారు. ధ్యువకులకు కొంత ప్రోత్సాహం, సమీ ఇస్తే తప్పక గ్రామాలు పనిచేతారన్నారు.

సంప్రదాయ సిద్ధసారస్వతం వృద్ధికావాలి

కావలి సాహిత్య సమాజంలో శ్రీ శివశంకరస్వామి ఉద్బోధ

కావలి, జూలై 6: 'కావ్య మనగా శబ్దార్థాలంకారములను కూర్చుట మాత్రముకాదు. రసస్ఫూర్తికలుగవలెను. కవియగువాడు సంప్రదాయము నచక్కగా నుగ్గిరిగి కావ్యరచనకు ఉపక్రమింపవలెను. లేనిచో ఆ కావ్యము చిరకాలము నిలువనేరదు. సారస్వత ప్రియులెల్లరు ప్రాచీన కవిత్వమును బాగుగా చదివి, జీర్ణించుకొని దానిని ఆదరించుటకు పూనుకోవలెనుగాని శ్రీనాథునకు సీసము వ్రాయుట అయినను రాదు అను పెడవాదములకు పూనుకోరాదు. విద్యార్థులు సంప్రదాయసిద్ధమగు భావము, కవిత్వమును, నేర్చి వాఙ్మయరంగమున పని చెయ్యవలె" అని తిల్లావజ్ఝుల శివశంకరస్వామివారు ఈ నెల 3 వ తేదీ కావలి సాహిత్య సమాజంలో ఉపన్యసిస్తూ ఉద్బోధించారు.

సభా ప్రారంభమున శ్రీ పసుమర్తి సత్యనారాయణగారు శ్రీ శివశంకర స్వాముల భాషాసేవను, ప్రతిభా విషయములను ఉగ్గడించి, అట్టివారు యీ సమాజ ప్రారంభోపన్యాసకులై వచ్చుట తమ అదృష్టమనిరి. పిదప శ్రీ శివశంకరస్వామిగారు 'హిబ్రూ ఏశావులు' అను విషయము గూర్చి ఉపన్యసించుచుతూ ఆంధ్ర వాఙ్మయమునుసింహావలోకనంచేశారు. ఛందస్సు తెలియక, అలంకార శాస్త్రం చదువక, వ్యాకరణము గుర్తింపక వ్రాయు వ్రాతలు నిస్సారములు. సంప్రదాయం తెలిసి, లోకశాస్త్ర జ్ఞానంకలిగి వ్రాసిన కవిత్వమే కొంతకాలం నిలుస్తుందన్నారు. కావలి వారలు సారస్వత ప్రియులై, సమాజమును స్థాపించి భాషా సేవకు పూనుకొన్నందుకు వారిని అభినందించారు. కార్యదర్శి కేసరి సుందరరామశర్మగారి కృతజ్ఞతాభివందనలతో సభముగిసినది.

బెంగుళూరులో పిల్లల మానసిక శిక్షణాలయం

మైసూరు, జూలై 6: పిల్లల మనోప్రవృత్తిలోని హెచ్చుతగ్గులను పరిశీలించి వారికి సరియైన వ్యవస్థను కల్పించడానికై బెంగుళూరులో ప్రత్యేకంగా ఒక సంస్థను నడపడానికి కేంద్ర ప్రభుత్వ ఆరోగ్యశాఖవారు నిశ్చయించారని కేంద్ర ఉప ఆరోగ్యశాఖ మంత్రికి శ్రీమతి మరకతం చంద్రశేఖరంగారన్నారు. యీ పిల్లల మానసిక శిక్షణాలయం యిప్పుడు అభివృద్ధి చేయదలచిన బెంగుళూరు మెంటల్ ఆస్పత్రికి అనుబంధంగా వుంటుంది. దానిని అందరూ పిచ్చాస్పత్రి"అనడం మానివేయాలన్నారు. (స్వ. వి.)

శింషా ప్రాజెక్టు

మైసూరు, జూలై 6: మైసూరు రాష్ట్రంలోని నుగు, తుంగా, భద్ర - ఆనకట్టలను పరిశీలించి వచ్చిన కేంద్ర ప్లానింగ్ శాఖామంత్రి శ్రీ జి. నందాగారు మైసూరు రాష్ట్రంలోని పారిశ్రామికోత్పత్తినీ, నిర్మాణా విధానాన్ని ఇంటించిన సమాలనూ గూర్చి మెచ్చుకున్నారు. శింషా ప్రాజెక్టును రెండవ పంచవర్ష ప్రణాళికలో చేర్చటందుకు ఆలోచిస్తామన్నారు. స్వ.వి.

దక్షిణ రైల్వే గ్రెయిన్ షాపులకు సరకులు సప్లయి చేయుటకు టెండర్లు.

పై రైల్వే గ్రెయిన్ షాపులకు దిగువ సరుకులు సప్లయి చేయుటకు ఒక్కొక్క సరుకుకు ఒక్కొక్క జోనుకు విడి విడిగా టెండర్లు, సీలు కవర్లలో సెక్రటరీ, జాయింట్ పర్చేజింగ్ బోర్డు, కవరులో గ్రూప్ c/o కంట్రోలర్ ఆఫ్ గ్రెయిన్ షాప్సు, దక్షిణ రైల్వే, మద్రాసు చీఫ్ స్టేషన్ బిల్డింగ్సు, మద్రాసు-1 వారిచే 19—7—1954 తేదీ మధ్యాహ్నం 3-00 గంటలవరకు అంగీకరించబడును.

2. జోన్ I. దక్షిణ రైల్వే, మద్రాసు.

కావలసిన సరుకులు :

(1) కంది పప్పు	(4) నువ్వులనూనె
(2) మినప పప్పు	(5) ఉప్పు
(3) శనగ పప్పు	

3. జోన్ II. దక్షిణ రైల్వే, తిరుచినాపల్లి.

కావలసిన సరుకులు :

(1) నువ్వులనూనె	(3) ఉప్పు.
(2) కొబ్బరి నూనె	

4. టెండర్లు పంపదలచిన వారు, తమ టెండర్లను నిర్ణీత ఫారము లో పంపవలెను. సదరుఫారం ఖరీదు క్రింద ఒక్కొక్క సరుకుకు, ఒక్కొక్క జోనుకు చెల్లించగా రు. 1/- చంపున మద్రాసు-3, పార్కుటౌను, దక్షిణ రైల్వే, చీఫ్ కాషియరుకు చెల్లించి, దిగువ సంతకము చేసినవారి ఆఫీసునుండి షెడ్యూలు, స్పెసిఫికేషనుతో కలిగల టెండరు ఫారములు పొందవచ్చును. టెండరు ఫారము ఒకరిది మరియొకరు మార్చుకొనరాదు. దాని ఖరీదు వాపసు చేయబడదు.

నిర్ణీత పైన ప్రొఫారా లో ఒరిజినలులో రావలసి పన్ను చెల్లించిన సర్టిఫికేటు దాఖలు చేయుట, టెండర్లు గమనింపబడుటకు ముఖ్యావసరము. రావలసిపన్ను చెల్లబడి సర్టిఫికేటు ప్రొఫార్మా దిగువ సంతకందారు ఆఫీసునుండి ఉచితంగా పొందవచ్చును.

పన్ను విధింపబడిన ఆదాయము లేక, అందువల్ల పన్ను చెల్లించిన సర్టిఫికేటు నిర్ణయించిన ప్రొఫార్మాలో పంపలేని టెండరుదార్లు ఆ విధముగా ఒక ప్రమాణపూర్వకమైన అఫిడవిటును, దాని యదార్థతను గురించి ఆడిట్ ఇన్‌కంటాక్సు ఆఫీసర్లచేత కూడ సంతకం చేయించి, దాఖలు చేయవలెను.

చే ర్మన్,
జాయింట్ పర్చేజింగ్ బోర్డు,
(దక్షిణ & ఈస్టర్న్ రైల్వేలు),
కంట్రోలర్ ఆఫ్ రైల్వే గ్రెయిన్ షాప్సు ఆఫీసు, దక్షిణ రైల్వే, మద్రాసు చీఫ్ స్టేషన్ బిల్డింగ్సు, మద్రాసు-3. 5-7-1954.

గుంటూరుజిల్లా 'చేరపూడి' హరిజన కొలనీ ప్రారంభోత్సవంలో పాల్గొన్న శ్రీ దేశ్‌ముఖ్ దంపతులు.

రాష్ట్ర వార్తలు

నిడదవోలు

పశ్చిమ గోదావరిజిల్లా హరిజన వెల్ఫేర్ పాఠశాలోపాధ్యాయుల సంఘ 8వ వార్షిక మహాసభ జూన్ 28వ తేదీ సమిశ్రగూడెం హరిజన వెల్ఫేర్ పాఠశాలలో, శాసనసభ్యుడు శ్రీ యం. రాజేశ్వరరావుగారి అధ్యక్షతను జరిగింది. శ్రీ రాజేశ్వర రావుగారు ఉపాధ్యాయుల విధులనుగురించీ ప్రభుత్వం చేస్తున్న సహాయంగురించి ప్రసంగించారు.

శ్రీ కె. జేమ్సు అధ్యక్షులుగా, పి. జీవసహాయం ఉపాధ్యక్షులుగా, డి. కాంతయ్య కార్యదర్శిగా, యం. అబ్రహాం గారు కోశాధిపతిగా, వి. ముత్యాలుగారు సహాయ కార్యదర్శిగా కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

సత్తెనపల్లి

గుంటూరుజిల్లా అడివనల్ జడ్జిగారి వద్ద "జీవితం" అనే తెలుగు జాతీయ వారపత్రికను శ్రీ 'మాలి' సంపాదకులుగా, సత్తెనపల్లినుండి ప్రచురించుటకు శ్రీ యం. లింగారెడ్డిగారు డిక్లరేషను పొందిరి. పత్రిక ప్రథమ సంచిక ఆగష్టు 15వ తేదీ స్వాతంత్ర్య దినోత్సవ శుభ సమయంలో వెలువడుతుందని తెలుస్తున్నది.

పలాసా

పలాసా శ్రీ రామకృష్ణ సేవాసంఘం ద్వితీయ వార్షికోత్సవం జూన్ 27వ తేదీన టెక్కలి రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు శ్రీ డబ్ల్యు నరసింహారాజుగారి అధ్యక్షతన జరిగింది. పలాసా బోర్డు హైస్కూలు ప్రధానోపాధ్యాయుడు కె. అనంతరామన్ గారు సభను ప్రారంభించారు. చాముర్తి కామేశ్వరరావ్ గారు సంఘ కార్యకలాపాలను వివరించారు. ఎమ్. జి. వి. జె. సత్యనారాయణమూర్తిగారు సంఘ కార్యకలాపాలను గురించి నివేదిక సమర్పించారు.

అలమూరు

ఆస్థానకవి శ్రీ పాద కృష్ణమూర్తి శాస్త్రిగారి ఆగమనాన్ని పురస్కరించుకొని శ్రీ నరసింహదేవర సత్యనారాయణగారు ఈనెల 2వ తేదీన సమావేశం ఏర్పాటు చేశారు. శాస్త్రిగారు తాము నూతనంగా రచిస్తున్న శంకర విజయం అంకితం తీసుకోవలసిందిగా సత్యనారాయణగారిని కోరారు. అందుకు అంగీకరిస్తూ సత్యనారాయణగారు నూటపదహారు రూపాయలూ, పద్దెరు పంచలూ ఆస్థానకవికి బహూకరించారు. శ్రావణమాసంలో కృతి స్వీకారోత్సవాన్ని వైభవోపేతంగా జరపడానికి నిశ్చయించారు.

ఒంగోలు

ఒంగోలు తంతితపాలా పనివారల సంఘం కిందటినెల 30వ తేదీన ఎస్. సీతారామయ్య నాయుడు గారి అధ్యక్షతన సమావేశమై ఆగస్టు మొదటి తేదీన కేంద్ర కార్మికమంత్రి శ్రీ వి. వి. గిరి గారు ఈ సంఘం ఆయువవ వార్షికోత్సవం సందర్భంలో ఇక్కడ జరగవలసిన ఏర్పాట్లన్నింటినీ పూర్తి చేశారు.

జూలై మొదటితేదీన ఒంగోలు పురపాలకసంఘంవారు వన మహోత్సవం జరిపారు. కాలేజి ప్రిన్సిపాల్ ఆర్. ఎస్. రామచంద్రరావుగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. సభ కలెక్టరు శ్రీ వి. సుందరేశన్, మున్సిపల్ కమిషనరు శ్రీ ఎస్. వి. జగ్గారావ్, జి. రాఘవరావుగారలు సభలో ప్రసంగించారు. పలు ప్రాంతాలలో మొక్కలు నాటారు.

మున్సిపల్ హైస్కూలులో ప్రధాన అసిస్టెంటు శ్రీ పెన్నలగంటి సూర్యనారాయణగారిని, సి. వి. ఆర్. మున్సిపల్ హైస్కూలుకు శ్రీ జనార్దనరావుగారి స్థానమున ప్రధానోపాధ్యాయులుగా నియమించారు. వారు యీ నెల 1వ తేదీన చార్జి తీసుకున్నారు.

సంగంజాగర్లమూడి

తెనాలి తాలూకా సంగం జాగర్లమూడి గ్రామంలో జూన్ 12వ తేదీ నుండి [illegible] శ్రీ [illegible] శ్రీరాములు [illegible] గారి నివాసంలో జరిగినది. [illegible] పండితులు [illegible] తెనాలి పండితులు [illegible] వచ్చారు. శ్రీ [illegible] శాస్త్రిగారు [illegible]

సంగం జాగర్లమూడిలో శ్రీ కొత్త వెంకయ్యచౌదరి హైస్కూలు భవన ప్రారంభోత్సవం సందర్భంగా జరిగిన సభలో శ్రీమతి దుర్గాబాయిగారు ప్రసంగించినప్పటి దృశ్యం.

శ్రీ దేశ్‌ముఖ్ దంపతులను బందరులో సంఘ సేవికల సభలో పాల్గొన్నప్పటి దృశ్యం: శ్రీమతి ఆయేషా అబ్దుల్ ఖాదర్, బెజవాడ గోపాలరెడ్డి [illegible] గారలు ఉన్నారు.

మాలి [illegible] సత్యనారాయణగారు పాశ్చాత్యదేశాల విద్యాసంస్థలను దర్శించుటకు వెళ్ళే సందర్భంలో విజయవాడ వారులు సన్మానించినప్పటి ఫోటో.

చేశారు. యీ సందర్భంలో సారంగి కవిశారద నారాయణ భొట్ల కృష్ణమూర్తి శాస్త్రిగారికి పండిత సారసన్మానం జరిగినది. వారికి అభినవసుక అను బిరుద ప్రదానము గావింపబడినది. (స్వ. వి.)

కాకరపర్రు

[illegible] సమితి [illegible] జూన్ 15వ తేది ఉదయం కాకరపర్రు [illegible] జరిగింది. శ్రీ [illegible] సత్యనారాయణగారు సభాధ్యక్షత వహించారు. కార్యదర్శి విద్వాన్: కవికిశోర శ్రీ శంకర ప్రసాద్ గారు తమ నివేదికలో సమితి కృషిని వివరించారు.

కార్యనిర్వాహకవర్గం, ఉపన్యాసకులు ఆయిన [illegible] అధ్యక్షులుగా శ్రీ [illegible] శాస్త్రి, కార్యదర్శిగా శ్రీ శంకర ప్రసాద కోశాధికారి [illegible] శ్రీ [illegible] నారాయణమూర్తి, [illegible] [illegible]

గాతండ కామేశ్వరరావుగారు ఎన్నికైనారు.

కార్యదర్శి అభినందనాలతో సభ ముగిసింది.

యేతేశ్వరం

జూలై 2వ తేది ఉదయం పార్క్ [illegible] సభ్యులు [illegible] నారాయణగారు [illegible] ప్రారంభోత్సవం జరిపారు. [illegible] కృష్ణారావ్ గారు కూడా [illegible] కృష్ణారావ్ గారి అధ్యక్షతన సభ జరిగింది. గ్రామస్థులు [illegible] ఈ పాఠశాలకు అభివృద్ధి [illegible] వెంకట నారాయణగారు [illegible] ప్రసంగంలో అన్నారు. శ్రీయుత [illegible] సూర్యనారాయణమూర్తి, [illegible] నారాయణమూర్తి, [illegible] శాస్త్రిగారలు పాఠశాల అభివృద్ధి గురించి ప్రసంగించారు.

ఉప్పాడ-కొత్తపల్లి

తూర్పు గోదావరిజిల్లా ఉప్పాడ-కొత్తపల్లిలో 35 మంది విద్యార్థిని విద్యార్థులతో జూన్ 23వ తేదీన [illegible] బాలబాలిక వసతిగృహం స్థాపించారు. సదరు హాస్టలుకు [illegible] శ్రీ [illegible] [illegible]

అనకాపల్లి

అనకాపల్లి సాంస్కృతిక మండలి ఆధ్వర్యాన జూన్ 27వ తేదీన జరిగిన సభలో విశాఖపట్టణం కాలేజి [illegible] [illegible] ప్రసంగించారు. [illegible]

తిరుపతి దేవస్థానం ధర్మకర్తల బోర్డు

చైర్మన్‌పదవికి ప్రభుత్వ నామినేషన్: ప్రజల ఆశ్చర్యం

తిరుపతి, జులై 3: ఆంధ్రప్రభుత్వం, తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తల బోర్డు అధ్యక్షపదవి, మద్రాసు హైకోర్టు మాజీ న్యాయమూర్తి శ్రీ బి. సోమయ్యగారిని నామినేటు చేయడం ఇక్కడి ప్రజలకు ఆశ్చర్యం కల్గించింది. 1951 సం॥ రపు హిందూ మతోదాయ ధర్మాదాయ చట్టంలో 39,40 సెక్షన్ల తాలూకు 15వ రూలు ప్రకారం, ధర్మకర్తల బోర్డువారు, బోర్డు సభ్యులలో ఒకరిని, కమిషనర్ అధ్యక్షతన జరిగే ప్రత్యేక సమావేశంలో రహస్య ఓటింగుపద్ధతి ద్వారా అధ్యక్షుడిగా ఎన్నుకోవాలని ఉన్నది. నిబంధన యిలా ఉండగా, బోర్డు అధ్యక్షుణ్ణి ప్రభుత్వం నామినేటు చేయడం, బహుశః పొరపాటువల్లజరిగిందో, లేక, ఆ నిబంధనను ప్రభుత్వం సవరించిందో తెలియదు. 1951లో ధర్మకర్తలబోర్డు ఏర్పాటు చేసినప్పుడు అధ్యక్షుని ఎన్నిక పైవిధంగానే జరిగింది. 1952 అధ్యక్షుణ్ణి ఎన్నుకోవలసి వచ్చినప్పుడుగూడా పైపద్ధతినే అనుసరించారు.

పాపనాశమునకు పక్కా రోడ్డు

కేంద్ర రవాణా మంత్రికి విజ్ఞప్తి

తిరుపతి, జులై 3: కేంద్రప్రభుత్వ రైల్వే రవాణాశాఖల ఉపమంత్రి శ్రీ ఓ. వి. అలగేశన్‌గారు మొన్న జూన్ 30వ తేదిన యిక్కడ వచ్చిన సందర్భంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ అన్నారావుగారు వారిని కలుసుకొని, తిరుమల దేవాలయంనుంచి పాపనాశం జలపాతంవరకూ, మూడుమైళ్లపక్కా రోడ్డు అవసరమని యిందుకు కేంద్రప్రభుత్వం నుండి లక్ష రూపాయలు గ్రాంటు యిప్పించాలని కోరారు.

ఇందుకు సంబంధించిన అన్ని వివరాలతో యీ విజ్ఞప్తి సరియైనమార్గం ద్వారా వస్తే, ఆలోచించగలమని, కర్నూలు జిల్లాలో శ్రీశైలమునకురోడ్డు వేయుటకు, యిలాంటి గ్రాంటునే ఆంధ్రప్రభుత్వానికిమంజూరుచేయడం జరిగిందని శ్రీ అలగేశన్ గారు సమాధానం చెప్పారు.

శ్రీ ఓ. వి. అలగేశన్ గారుమద్రాస్ హిందూమతోదాయధర్మాదాయశాఖల మంత్రి శ్రీ బి. పరమేశ్వరన్ గారితో కలసి 30వ తేదిరాత్రి యిక్కడికి వచ్చారు. దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ అన్నారావుగారు, పేష్కార్ శ్రీ ఆర్. దేవరాజ్ గారు వారికిస్వాగతమిచ్చారు. మంత్రులు తిరుపతి స్వామి నారాధించి, తిరుమలలో దేవస్థానం వారు నిర్వహిస్తున్న వివిధ సంస్థలను సందర్శించారు.

తిరుమలలో జరిగిన అభివృద్ధికి మంత్రులు సంతోషించారు.

మొన్న ఉదయం మంత్రులిద్దరు మద్రాసుకు బయలుదేరి వెళ్లారు.

హోమియోపతి వైద్యం

ప్రచారానికి సంఘం

కర్నూలు, జులై 6: ఆంధ్రలో హోమియోపతీ వైద్యవిధానం గురించి ప్రచారం చెయ్యడానికి అవసరమైన ప్రణాళికలను తయారు చెయ్యడానికి గాను మద్రాసుహైకోర్టు మాజీన్యాయమూర్తి బి. సోమయ్యగారి అధ్యక్షతను ఆంధ్రప్రభుత్వం ఒకసంఘాన్ని నియమించింది. గుడివాడ హోమియోపతీ కళాశాల, ఆస్పత్రి - ప్రిన్సిపాల్ శ్రీ ఎమ్. గురురాజు, ఆ కళాశాలలోని ప్రొఫెసర్ పి. ఎస్. ఆర్. కృష్ణారావు గారలు ఈ సంఘంలో మిగతా యిద్దరు సభ్యులుగా నియమించబడినారు. మద్రాసు ప్రధాన కేంద్రంగా యీ సంఘం పనిచేస్తుంది. 1954 సెప్టెంబరు మాసాంతంలోగా తమ నివేదికను పంపించవలసిందిగా ఈ కమిటిని ప్రభుత్వం కోరింది.

అన్నంలో ఉమ్మెత్త విషం: నగల దోపిడీ

కాళహస్తి, జులై 2:

శ్రీకాళహస్తి తాలూకా [illegible] కు చెందిన ఒక హరిజన కుటుంబ యజమాని (తాతయ్య) భార్య కూడా కలసి ఉమ్మెత్త విషం కలిపిన అన్నం పెట్టి, అపస్మారక స్థితి కల్పించి వంటిపైనున్న నగలు, చీరలు దోచుకొని పరారీలైనట్లు, సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ పి. వెంగన్న, సబ్ ఇన్‌స్పెక్టరు యం. రంగరాజన్ గారలు, తిరుపతి సమీపంలో, వార్ని అరెస్టు చేసినట్లు తెలియవచ్చింది.

ఈ సంఘటన గురించి విచారించగా హరిజన కుటుంబయజమానికి, సదరు కుటుంబమును [illegible], [illegible] తిరుపతిలో జీవనోపాధి దొరకగలదని నచ్చచెప్పి వారిని వెంట తీసుకొని బయలు దేరారు. అక్కడ రాత్రి [illegible]

బందరులో మద్య నిషేధ నేరాలు

ముద్దాయిలకు శిక్షలు జరిమానాలు

బందరు, జూన్ 29: బందరు పాత రామన్నపేటలో మద్యనిషేధ చట్టం క్రింద లోగడ చాలా పర్యాయములు శిక్షలు వేయబడిన దేవనబోయిన నాంచారయ్య అనేవ్యక్తి త్రాగి బజారు కొట్లనంట, మేజస్ట్రేటు గారికోర్టుకు వెళ్ళి అల్లరిచేయగా రాబర్టుసన్‌పేట పోలీసువారు నిన్నటిరోజున అరెస్టు చేసి ఈరోజున యస్. యస్. యం. ఎదుట హాజరు పెట్టారు. ముద్దాయి నేరము చేసినటుల ఒప్పుకొన్నాడు. త్రాగిన నేరానికి 3 నెలలు, బజారులో అల్లరి చేసినందుకు సిటీపోలీసు చట్టము 75వ సెక్షన్ క్రింద ఒక నెల కఠినశిక్షకు మేజస్ట్రేటు సుందరరావుగారు విధించారు. తుమ్మాపల నాగయ్య 20 డ్రాముల సారాబుడ్డి దగ్గర ఉంచుకొన్నందుకు రాబర్టుసన్ పేట పోలీసువారు తెచ్చిన కేసులో మేజస్ట్రేటుగారు రూ 15/-లు జుల్మానా విధించారు.

గత వారంరోజులనుంచి పై తెలుపబడిన మేజస్ట్రేటు సుందరరావుగారు ప్రొహిబిషన్ కేసులను విచారించి ఈ దిగువ విధముగా శిక్షలు విధించిరి. త్రాగిన నేరానికి ఒక్కొక్కనికి రూ 15/-లు జుల్మానా మోటుపూరి సీతయ్య, గోళ్ళ వెంకటరెడ్డి, చెరుకూరు వెంకటస్వామి, కంఠా రాఘవులు సేమూరి రాఘవులు, మోటుపూరి వీరరాఘవయ్య, నారగాని రాఘవయ్య, మహమ్మద్ ఇస్మాయల్, పాము త్రి వెంకటేశ్వర్లు, వేముల రంగారావు. చీలి అంజయ్య, నమ్మాళ్వాయి, షేక్ కాశాసాహెబు, సిద్దాబత్తుల మాను మంతరావు, గోవాడ సుబ్బయ్య, బండి మహాలక్ష్ముడు. ఆకూరిరాముడు, పాలా నాగడు.

బండిస్వామి, పాలాస్వామి, పోద పాటి భద్రయ్య, కొటాడ వెంకయ్య, షేక్ బావల్ దారులకు 2 వారములు. సారాయుండిన నేరానికి వారం సత్యం కు 6 వారాలు శిక్షకు శ్రీపనం బాల కృష్ణయ్యకు జుల్మానా రూ 25/-లు విధించారు.

బందరు హోటలు యజమానులపై కేసులు కొట్టివేత

బందరు, జులై 2: ఈ పట్టణములోని హోటలు ప్రొప్రయిటరులు శ్రీ పి. మంజప్ప, శ్రీ వి. గోవిందరావు శ్రీ కె. జగన్నాథం, పి. యజ్ఞపడిగ, వాసుదేవరావుగారలు మద్రాసు మునిసిపల్ చట్టంలోని 249 సెక్షన్ క్రింద లైసెన్సులు పొందకుండా 1952-53 సం॥ములో వ్యాపారముచేసి చట్టమును నిరోధించారని నేరం ఆరోపించి బందరు యస్. యస్. యం. కోర్టులో మునిసిపాలిటీవారు దాఖలుచేసిన కేసులు మేజస్ట్రేటు శ్రీ యం. జె. యస్. సుందరరావుగారు విచారించి సి. ఆర్. పి. సి. 253 సెక్షను క్రింద కొట్టివేస్తూన్న తీర్పు యిచ్చారు. ముద్దాయిల తరఫున శ్రీ కొమరవోలు వెంకటసుబ్బారావు గారు, శ్రీ రాయపాటి సీతారామయ్య గారు మునిసిపాలిటీతరఫున మునిసిపల్ వకీలు వాదించారు. (స్వ. వి.)

యానాం కొత్త పరిపాలకుడు

దాదల స్థానే సుబ్బారావు గారి నియామకం

కాకినాడ, జులై 2: ఫ్రెంచి ఇండియా విలీన కేంద్ర కాంగ్రెసు, స్వతంత్రయానాం పరిపాలకుని పదవిలో, ఆర్. దాదలగారిస్థానే, శ్రీ కస్తూరి సుబ్బారావుగారిని నియమించింది. శ్రీ ఆర్. దాదల ఫ్రెంచిఇండియా విలీన కాంగ్రెసు సహాయకార్యదర్శి. పాండిచ్చేరి రంగంలో పనిచేయుటకుగాను శ్రీ దాదల కాకినాడనుంచి నిన్న కడలూరు వెళ్ళారు.

స్వతంత్ర యానాం పరిపాలకునిగా కొత్తగా నియమింపబడిన శ్రీ కస్తూరి సుబ్బారావుగారు, యీ నియామకానికి జిల్లా మేజిస్ట్రేటుగా పనిచేసి రిటైరు అయినవారు. యానాం విలీన కాంగ్రెసు కార్యాచరణసంఘ ఉపాధ్యక్షుడు.

స్వతంత్ర యానాం పరిపాలనా మండలి ఏకగ్రీవమైన కోర్కెననుసరించి, శ్రీ సుబ్బారావుగారు యానాం పరిపాలకునిగా న్యాయమూర్తిగా ఛార్జీ పుచ్చుకొన్నారు.

అవహించేలా, ఆ రాత్రి కట్టెలో అన్నం లగుక్కొని వచ్చిఅందులో ఉమ్మెత్త విషం కలిపి పెట్టారని అనుమానించబడగం వల్ల హరిజనకుటుంబంలోని వారంతా స్పృహ లేకుండా పడిపోయారని తెలిసింది. స్పృహలేకుండా పడిఉన్న స్థితిలో, వారిని గ్రామస్థులు కాళహస్తి ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకొనివచ్చారు. వారిలో కుటుంబ యజమాని మరణించాడు. కుటుంబంలోని వారు చెప్పిన [illegible], వారిని అరెస్టుచేసి, వారినుండి నగలు, అమ్మిన చీర స్వాధీనపరచుకొని కేసు దర్యాప్తుచేస్తున్నారు.

ఆంధ్ర ప్రభుత్వము

ఎలెక్ట్రిసిటీ డిపార్టుమెంటు

మచికండ్ హైడ్రో ఎలెక్ట్రిక్ స్కీము - చైనేజ 211-33" వద్దనున్న పెన్‌స్టాక్ పైపులైనుకు చెందిన నెం. 4 ఆంకర్ యొక్క సూపర్ స్ట్రక్చర్ కట్టుట

పీస్‌వర్కు కాంట్రాక్టు

పైన వివరింపబడిన పనికి, దిగువ సంతకముచేసిన వారిచే సీలు వేసిన టెండర్లు 27-7-54 తేదీ మ॥ 3 గం॥ లలోగా చేరునట్లు పంపగోరబడుచున్నవి. సీలు వేసిన కవరుమీద "Construction of Superstructure of AnchorNo.4A of the Penstock Pipe Line at Chainage 211.33" అని వ్రాయవలెను.

టెండరు సెట్లు, షరతులు మొ॥ షెడ్యూలు 12-7-54 తేదీన గాని లేక అంతకు పైన గాని లభింపగలవు. ఈ ఫారముల ఖరీదు రు. 5-1-8 లు చెల్లించి (1) దిగువ సంతకముదారు వద్దను, (2) ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, సివిల్ & హైడ్రాలిక్సు, ఆంధ్రస్టేటు, నెం. 30, కల్లెండ్ గేటు, మంగళంవాకం మద్రాసు-6 వారి వద్దను, ఆఫీసు పని చేయు గంటలలో పొందవచ్చును. సదరు రు. 5-1-8 "P. W. III- other remittances - receipts on account of the Superintending Engineer, Machkund Hydro Electric Scheme, Machkund" అను శీర్షిక క్రింద చెల్లించవలెను. ఈ సొమ్ము యే కారణము వలన గాని తిరుగు యివ్వబడదు.

రు. 1,900/- (పంధొమ్మిది వందల రూపాయలు) బయానా క్రింద చెల్లించి సదరు రసీదును టెండరుకు జతపర్చి పంపవలెను. బయానా మొత్తము చెల్లించిన రసీదు జతపర్చబడని టెండర్లు ఆలోచనకు తీసికొనబడవు. రొఖము చెల్లింపులు ప్రభుత్వఖజానాలు దేనిలో గాని, లేక సబ్ ట్రెజరీలలో గాని, లేక రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా బ్రాంచీలు దేనిలో గాని మచికండ్ హైడ్రో ఎలెక్ట్రిక్ స్కీము, (మచికండ్) సూపరింటెండింగు ఇంజనీరుగారి ఖాతాన "రివిన్యూ డిపాజిట్లు" శీర్షికను జమకట్టించవలెను. నిరాకరింపబడిన టెండర్ల సొమ్ము దరఖాస్తు మీద తిరుగ యివ్వబడును.

డిపార్టుమెంటు వారి ఫారములో పంపబడనట్టియు, నిర్ణయింపబడిన తేదీలోగా చేరనట్టియు టెండర్లు నిరాకరింపబడును. ఒకటికంటె యెక్కువ మంది కంట్రాక్టర్లకు ఇచ్చుటకు గాని, లేక యే కారణములు తెలుపకనే ఒకటిగాని లేక అన్ని టెండర్లను నిరాకరించు అధికారం సూపరింటెండింగు ఇంజనీరు గారు రిజర్వు చేసికొనియున్నారు.

ఏ. వెంకటేశ్వరన్,
సూపరింటెండింగు ఇంజనీరు మచికండ్ హైడ్రో ఎలెక్ట్రిక్ స్కీము మచికండ్ వాలేరు(R.S)మార్గం. కోరాపుట్ జిల్లా
తంతి : "Dudumenger"
మద్రాసు Machkund.

అజ్మీర్ కాంగ్రెసు కార్యక్రమ వివరాలు

అఖిలభారత కాంగ్రెసు తాఖీదు

హైదరాబాదు, జూలై 6. అఖిల భారత కాంగ్రెసు సంఘం హైదరాబాదు ప్రదేశ కాంగ్రెసు సంఘానికి అజ్మీర్ కాంగ్రెసు కార్యక్రమాన్ని పంపించింది. ఈ కార్యక్రమం ప్రకారం జవహర్‌లాల్ నెహ్రూ అజ్మీర్‌కు 23 వ తేదీ ఉదయానికి వస్తారు. కాంగ్రెసు కార్యవర్గం 24 వ తేదీన ఉదయం 9 గంటల నుంచి 1 గంట వరకూ, తిరిగి 3-30 నుంచి రాత్రి 7 గంటల వరకూ జరుగుతుంది.

ప్రదేశ కాంగ్రెసు అధ్యక్షుల సమావేశం 24 వ తేదీన రాత్రి 8-30 గంటలకు ప్రారంభమవుతుంది. 25 వ తేదీన ఉదయం 8.30 గంటలకు సత్కోత్సవం జరుపబడుతుంది. ఆరోజు నే అఖిల భారత కాంగ్రెసు ఉదయం 9 గంటలనుంచి 1 గంటవరకూ తిరిగి మధ్యాహ్నం 3 గంటల నుంచీ, రాత్రి 7 గంటలవరకూ జరుగుతుంది. ఆఖరి సమావేశం జూలై 26 వ తేదీన రాత్రి 9 గంటలనుంచి జరుగుతుంది. (స్వవి.)

మహబూబ్‌నగర్ మంచినీటి పథకం

ప్రభుత్వ నిర్ణయం

హైదరాబాదు, జూలై 8: మహబూబునగరానికి మంచినీటి సదుపాయం కలిగించుటకు చిక్కడవాగు పథకాన్ని త్వరలో ప్రారంభించుటకు హైదరాబాదు ప్రభుత్వం నిర్ణయించుకున్నదని తెలుస్తున్నది. యీ పథక నిర్మాణమునకు రూ. 2 లక్షలు ఖర్చు కాగలదని అంచనా వేయబడినది.

చిక్కడవాగుకు ఆనకట్ట కట్టినచో కొత్తచెరువు జలాశయానికి అన్ని ఋతువులలో నీరు అందుతుంది. ప్రస్తుతం మహబూబునగరం పంపులలో రోజు రెండు మూడు ఘడియలలో నీరు వస్తుంది. యీ పథకం పూర్తిఅయితే రోజంతా నీరు లభించగలదు. అప్పుడు మహబూబునగర మునిసిపాలిటీ నీటి పన్ను వసూలు చేసి తన ఆర్థిక లోపాన్ని సరిపుచ్చుకునే అవకాశమున్నదని తెలుస్తున్నది.

శ్రీ కె. జనార్దనరెడ్డి. యీ పథక నిర్మాణం విషయమై స్థానికస్వపరిపాలనా మంత్రి శ్రీ గోపాలరావు ఎక్బోటేని సందర్శించారు. ఈ పథకం ప్రభుత్వ ఆలోచనలో వున్నది. శ్రీ ఎక్బోటే శ్రీ రెడ్డికి చెప్పినారట.

సైనిక, నౌకాదళాలకు రిక్రూట్‌మెంటు

హైదరాబాదు, జూలై 3: భారత సైన్యానికి, నావికా దళానికి రిక్రూట్‌మెంటు చేయుటకు, కాప్టెన్ శ్రీ పి. ఆర్. నాయుడు, అసిస్టెంటు రిక్రూటింగ్ ఆఫీసర్, మెదక్, నల్లగొండ జిల్లాలలో జూలై 19 నుంచి 25 వరకు పర్యటిస్తారు.

హైద్రాబాద్‌కు కేంద్ర కార్మిక మంత్రి రాక

హైద్రాబాదు, జూన్ 30: కేంద్ర కార్మికశాఖామంత్రి శ్రీ వి. వి. గిరిగారు జూలై 7 వ తేదీన ఇక్కడకు వచ్చి, 9 సాయంత్రం వరకూ ఉంటారు. ఆ సాయంత్రం రైలులో నాగపూరు వెడతారు.

ఇండ్ల అద్దెల కంట్రోలర్లు

హైద్రాబాదు, జూలై 3: శ్రీ కేజీ నారాయణ్, శ్రీ అస్లాఫ్ హుసేన్ గారలను హైద్రాబాద్, సికింద్రాబాద్ నగరంలో ఇండ్ల అద్దెల కంట్రోలరుగా నియమిస్తూ నేడొక ప్రభుత్వ ప్రకటన వెల్వడింది.

హైద్రాబాద్ ఉద్యోగవార్తలు

హైద్రాబాదు, జూలై 2: పి. డబ్ల్యు. డి. డ్రెయినేజిశాఖలో సూపర్‌వైజరుగా వున్న శ్రీ కృష్ణారావునరం, జరునూసాలబోటు అసిస్టెంటు ఇంజనీరుగా నియమింపబడ్డారు.

శ్రీ నిజామత్ హుసేన్ శ్రీ సయ్యద్ అహమ్మద్ స్థానే సెటిల్మెంటు కమిషనరుగా నియమింపబడ్డారు.

శ్రీ నాజీం అలీఖాన్ మ శ్రీ విలియం థిట్ స్థానే రివిన్యూబోర్డు అసిస్టెంటు కార్యదర్శిగా నియమించారు.

మైసూరు బొంబైల యథాతథపు ధోరణులు

హైద్రాబాద్ విభజనకు అవరోధం కలగదని శ్రీ హేడా వివరణ

హైద్రాబాద్, జూలై 6: బహుకొద్దిమంది వినా, హైద్రాబాదు రాష్ట్రంలోని ప్రతి ఒక్కరు రాష్ట్ర విభజనను కోరుతున్నారని పార్లమెంటు సభ్యుడు శ్రీ హెచ్. సి. హేడా ఇవాళ ఒక పత్రికా ప్రకటనలో ఉద్ఘాటించారు.

మహారాష్ట్ర నిర్మాణం జరిగే పక్షంలో బొంబాయినగరం అందులో చేర్చబడరాదనే బొంబాయి ప్రజల వాదం ప్రతిఘాతకంగా తయారవుతుందనీ, మహారాష్ట్రలో బొంబాయి నగరం చేర్చబడని పక్షంలో సంయుక్త మహారాష్ట్రాన్ని బలపరిచేవారిలో కొందరు రాష్ట్రాన్ని కోరటమే ఉపసంహరించుకునే పరిస్థితిలో ఉన్నారనీ పేర్కొన్నారు.

మైసూరు రాష్ట్రంలో మరి కొత్త ప్రాంతాలు చేర్చరాదనే ధోరణి యథాతథంగానే కొనసాగితే కూడా విఘాతం ఏర్పడుతుందనీ, ఈ రెండు ప్రాంతాలవారి ధోరణులు హైద్రాబాదులోని మరాఠ్వాడా, కర్నాటక ప్రజలను కలవరపెడుతోయనీ, హైదరాబాద్ విభజన జరిగితే, ఈ ప్రాంతాలు వేటిలో చేరటానికి ఆస్కారం ఉండదనే భయం ఏర్పడగలదనీ, హైద్రాబాద్ విభజనకు ఈ పరిస్థితి అవరోధంగా నిలవగలదనీ కూడా వివరించారు.

హైద్రాబాద్ కార్పొరేషన్ డ్రెయినేజీశాఖ

కార్పొరేషన్‌కు అప్పగింత

హైద్రాబాద్, జూలై 1: హైదరాబాద్ నగర డ్రెయినేజీశాఖ కార్పొరేషన్ పరం చేయబడినట్లు నేడు అధికార ప్రకటన వెల్వడింది.

ఇంతవరకూ ఈశాఖను ప్రభుత్వమే నిర్వహిస్తున్నది. ఈ అప్పగింతను పి. డబ్ల్యు. డి. సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ బాలాప్రసాద్ జరిపారు. కార్పొరేషన్ తరఫున కమిషనరు శ్రీ దుర్గయ్యగారు పాల్గొన్నారు.

ఈనెలనుంచి హైద్రాబాద్ నగరంలో డ్రెయినేజీ శాఖ కార్పొరేషన్ అజమాయిషీ క్రింద ఉంటుంది. స్వ. వి.

బీద విద్యార్థుల నిధి

ఖమ్మంవర్తక సంఘ నిర్ణయం

ఖమ్మం, జూలై 8: యీమధ్యనే కీర్తిశేషులైన శ్రీ సోముల వాసుదేవు, కీ|| శే|| అవుల పూర్ణానందం గుప్త, గారల జ్ఞాపకార్థం వర్తకసంఘ నూతన భవనమధ్య హాలుకు "పూర్ణానందం హాలు" అనీ, పైభాగానికి "వాసుదేవ హాలు"నీ పేరు పెట్టటానికి నిర్ణయించబడింది. శ్రీ వాసుగారి చిత్రపటాన్ని ఆవిష్కరించటానికీ, వారి పేరుతో ఒకనిధిని ఏర్పాటుచేసి, బీద విద్యార్థులకు పుస్తకాలకూ ఉచిత వేతనాలకూ వినియోగించటానికి ఖమ్మంమెట్టు వర్తక సంఘం ఇటీవల ఏకగ్రీవంగా ఆమోదించింది.

బీహారులో వరదలు: 200 గ్రామాలముంపు

దర్భాంగా, జూలై 5: కోసీ నదివరదలవల్ల దర్భాంగజిల్లాలో 200 గ్రామాలు మునిగిపోయినవనీ, 180 వేల జనాభా దెబ్బతిన్నదనీ ఇక్కడికి వార్తలు వచ్చినవి.

కోసీనదీ కాకుండా కమలా, బాలన్, భాగ్మతి, గండక్ నదులు కూడా పొంగుతున్నవి. చాలా చోట్ల వరి, మొక్కజొన్న చేలుకొట్టుకు పోయినవి.

గోగ్రానది వరదల వల్ల చాప్రాపట్నంలో పడమటి భాగమంతా కొట్టుకుపోయేట్లు కనిపిస్తున్నదని కలకత్తా నుంచి వార్తలు వస్తున్నవి. ఇదివరకు నగరానికి 3 మైళ్ళ దక్షిణంగా వున్న ఆనది ఇప్పుడు నగరం మీదికి వచ్చేసింది.

ప్రదేశ కాంగ్రెసు అధ్యక్షుల సభ

అజ్మీర్‌లో 24వ తేదీన

సికింద్రాబాద్, జూలై 5: అఖిల భారత కాంగ్రెస్ సంఘ సమావేశ సందర్భంగా ఈనెల 24 తే అజ్మీరులో అన్ని ప్రదేశ కాంగ్రెసు అధ్యక్షుల సభజరుగుతుంది. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎస్. ఎన్. అగర్వాలా ఈనెల 15 లోగా సూచనలు, చర్చనీయాంశాలు పంపాలని ప్రదేశ కాంగ్రెస్ అధ్యక్షులను కోరారు.

అఖిల భారత కాంగ్రెస్ సంఘం 25వ తేనుంచి 2 రోజులు జరుగుతుంది. జూలై 23, 24 తేదీలలో వర్కింగ్ కమిటీ సమావేశమవుతుంది.

కాంగ్రెస్ అధ్యక్షుడు జవహర్‌లాల్ నెహ్రూ అజ్మీర్‌కు 23వ తేదీ ఉదయానికి చేరుతారు.

ఏడేళ్ల స్వాతంత్ర్యం

అఖిల భారత కాంగ్రెస్ ప్రచురణ

సికింద్రాబాద్, జూలై 5: కాంగ్రెస్ ప్రభుత్వాలు ఇంతవరకు నవ్యభారత పునర్నిర్మాణానికి చేసిన కృషినీ, ఇక ముందు చేయదలచిన కార్యక్రమాలనూ వివరిస్తూ "ఏడేళ్ళ స్వాతంత్రం" అను ఒక రచనను అఖిల భారత కాంగ్రెస్ సంఘం ప్రచురిస్తోంది.

అన్ని అనుబంధ సంఘాలు, కాంగ్రెస్ శాసనసభ్యులు పార్లమెంటు సభ్యులు ప్రతి కి 8 రూపాయలు చెల్లించవలసిన ఆవశ్యకతను శ్రీ అగర్వాల్ వివరిస్తూ ఒక సర్క్యులరు అన్ని ప్రదేశ కాంగ్రెసు సంఘాల అధ్యక్షులకు పంపించారు.

వృత్తిపన్ను విధింపు సదుపాయాలు

హైద్రాబాదు, జూలై 5: వృత్తి పన్ను విధింపుకు సంబంధించిన సదుపాయాలను ప్రస్తుత ఆర్థికపరిస్థితుల దృష్ట్యా, మరో విడాదిపాటు పొడిగించటానికి హైద్రాబాదు మునిసిపల్ కార్పొరేషను నిర్ణయించింది.

1955 మార్చి ఆఖరువరకూ ఈ క్రింద వృత్తి పన్నుల సదుపాయాలు, కలుగ చేయబడ్డాయి (1) చేతిలో, పసువులు లాగే ఘనీలు (2) కోటకు 15 రూపాయలు, అంతకుతక్కువ చెల్లించే చిల్లర వ్యాపారస్థులు, (3) 15 రూపాయలలోపు కోట్లకు అద్దెచెల్లించే వృత్తి పనులవారు (4) రెడ్లలో వడిచే చోట్ల యజమానులు, (5) తాపీపనివారు, సర్వేయర్లు, జంతువుల, బండ్ల వ్యాపారస్థులు, టాక్సీల యజమానులు, (15 రూపాయల అద్దెకు లోపువారు).

బంజర్ల సాగు

రైతులకు కాంగ్రెసు సంఘాల తోడ్పాటు

హైద్రాబాదు, జూన్ 30: ప్రభుత్వ బంజర్లను సాగుచేస్తూ, పినార్జీలకు లోనై, అపీలు చేసుకోగోరే రైతులకు అవసరమైన సౌకర్యాలు చేయవలసింది గా ప్రదేశ కాంగ్రెసుసంఘం జిల్లా సంఘాలకు ఆదేశించింది. (స్వ. వి.)

ఎకరానికి 10,872 పౌనుల ధాన్యం పంట

హైదరాబాదు, జూలై 2: జపాను సేద్యవిధానము హైదరాబాదులో విరివిగా అనుకరించబడుతోంది. ఫలితాలు కూడా బాగానే వున్నాయి. పరిశీలనాకాలంలో జపాను విధానం అనుకరించటంవల్ల యకరానికి 10,872 పౌన్ల ధాన్యం పండిందట. మామూలుగా రాష్ట్రంలో పంట యకరానికి 1,500 నుంచి 5,000 పౌనుల వరకు పెరిగిందట.

పాఠశాలల సెలవులలో మార్పులు

హైద్రాబాద్, జూలై 4: ఈసంవత్సరంనుంచి రాష్ట్రంలోని పాఠశాలల సెలవులలో మార్పులు జరుగుతాయని తెలుస్తున్నది.

దీపావళి సెలవులు 12 రోజులు, డిసెంబరు 25 నుంచి జనవరి 1 వరకూ సెలవులు, ఏప్రిల్ 25 నుంచి జూన్ 19 వరకూ వేసవిసెలవులు ఇవ్వటం జరుగుతుందని తెలుస్తున్నది. స్వ. వి.

మంత్రి శ్రీ చెన్నారెడ్డి కాశ్మీర్‌కు ప్రయాణం

హైద్రాబాదు, జూలై 8: శ్రీనగర్‌లో జరుగనున్న రాష్ట్రాల వ్యవసాయమంత్రుల సమావేశంలో పాల్గొనటానికి హైద్రాబాదు మంత్రి డాక్టరు చెన్నారెడ్డిగారు జూలై 8 వ తేదీన ఇక్కడి నుంచి బయలుదేరి వెడుతున్నారు. తిరిగి ఈనెల 26 వ తేదీకి ఇక్కడకు వస్తారు. (స్వ. వి.)

సంఘ సేవా సభ వార్షిక సమావేశం

సికింద్రాబాదు, జూలై 5: భారత సంఘ సేవామహాసభ వార్షిక సమావేశం బొంబాయి ఆర్థిక మంత్రి డాక్టరు జీవరాజ్ మెహతా అధ్యక్షతన సికింద్రాబాదు 27 నుంచి 30 వ తేదీవరకూ బొల్లారంలో జరుగుతుంది. ఉపరాష్ట్రపతి డాక్టరు శ్రీ కె. ఎస్. మూర్తి సమావేశాన్ని ప్రారంభిస్తారు.

కాంగ్రెస్‌ను మించిన సంస్థ మరొకటిలేదు

కార్యదర్శి బల్వంతరాయ్ మెహతా అభిభాషణ

మద్రాసు, జూలై 5. అఖిల భారత కాంగ్రెసు కార్యదర్శి శ్రీ బల్వంతరాయ్ మెహతాగారు నిన్న బొంబై నుంచి మద్రాసు వచ్చి, మద్రాసు నుంచి సాయంత్రం ఆంధ్రదేశ పర్యటనకు ఆంధ్ర ప్రదేశ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ బెజవాడ గోపాలరెడ్డి, సంయుక్త కార్యదర్శి పి. పార్థసారథి గారలతో బయలుదేరారు. మీనంబాకం విమానాశ్రయంలో మెహతాగారు దిగగానే ఆంధ్ర ప్రదేశ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీయుతులు బెజవాడ గోపాలరెడ్డి, మొసలికంటి తిరుమలరావు, పోలాప్రగడ సీతారామరెడ్డి, పి. పార్థసారథి గారలు. స్వాగతమిచ్చి పుష్పమాలలు సమర్పించారు.

మెహతాగారు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ కాంగ్రెసు క్రమంగా బలపడుతోందనీ, కాంగ్రెసు సంస్థలో ఎట్టి లోట్లు ఉన్నా, దాన్ని సరిదిద్దుకుంటున్నారనీ కాంగ్రెసును మించిన సంస్థ దేశంలో లేదని చెప్పారు. కమ్యూనిస్టులు బలహీన పడుతున్నారన్నారు.

భూమి సంస్కరణలను సూర్పిఅజ్మీర్‌లో అ. భా. కాంగ్రెసువారు ఆలోచిస్తారనీ, భూమి సంస్కరణలకు కాంగ్రెసు ప్రాధాన్యం ఇస్తోందనీ మెహతాగారు చెప్పారు. అజ్మీర్ సమావేశంలో కొరియా, ఇండోచైనా పరిస్థితులు, చైనా భారత ప్రధానమంత్రుల సమావేశం ప్రస్తావన రాగలదన్నారు. కాంఠిస్థాపనే భారతదేశ లక్ష్యమన్నారు.

కాంగ్రెసు స్థితి

ఆంధ్రదేశంలో కాంగ్రెసు సంస్థ ఏవిధంగా పనిచేస్తోందీ మాడటానికి బయలుదేరాననీ, పదిరోజులు పర్యటన అయ్యాక భారత కాంగ్రెసు అధ్యక్షులకు నివేదిక సమర్పించగలమనీ మెహతాగారు చెప్పారు. కర్నూల్లో గవర్నరును మంత్రులను 7 వ తేదీన కలుసుకుంటామన్నారు.

శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు బెజవాడదాకా మెహతాగారితో వుంటారు. తర్వాత కార్యదర్శి శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు శ్రీ కాపుగం దాకా మెహతాగారివెంట వెడతారు. పి పార్థసారథిగారు పర్యటన పొడుగునా మెహతాగారి వెంట వుంటారు. శ్రీ మెహతాగారు నిన్న గవర్నరు శ్రీ ప్రకాశ్ గారిని, డా|| భగవద్దాసు గారిని గిండీలో చూశారు. పి. ఎం. గోపాలకృష్ణగారు వారికి నిన్న విందు చేశారు.

మద్రాస్ హైకోర్టు

మద్రాసు, జూలై 5: మద్రాసు హైకోర్టు వేసవి సెలవల అనంతరం ఇవాళ తెరువబడినది. ప్రధాన న్యాయమూర్తి శ్రీ పాకాల వెంకట రాజమన్నారు న్యా|| రాజగోపాల అయ్యంగారలు తప్ప మిగతా న్యాయమూర్తు లందరూ హాజరయ్యారు. ఆంధ్రన్యాయవాదులు అంతా గుంటూరు వెళ్ళినందున హైకోర్టు సమ్మర్దం తగ్గినది. విచారణ దావాల జాబితా కూడా చాలా చిన్నదిగా ఉన్నది.

దక్షిణ రైల్వే స్థానిక కమిటీలో సభ్యత్వం

మద్రాసు, జూలై 5: ఆంధ్ర వాణిజ్య సంఘంవారు తమ ప్రతినిధులుగా ద|| రైల్వే స్థానిక కమిటీలో చిత్తూరుకు కె. కృష్ణపిళ్లెగారిని వెంకటగిరి పట్నానికి, తిరుపతి (తూర్పు)కి ఆర్. కొలప్ప గారిని పి. లక్ష్మీనరసప్పగారిని కదిరికి నియమించారు.

దేశీయ వైద్య కళాశాలలో వనమహోత్సవం

మద్రాసు, జూలై 5: దేశీయ వైద్య కళాశాల సిబ్బంది, విద్యార్థులు జూలై 3 వ తేదీన వనమహోత్సవం జరిపి కళాశాల ఆవరణలో అశోకవృక్షాన్ని నాటారు. డాక్టరు ఎ. శ్రీనివాసులు నాయుడుగారు అధ్యక్షత వహించారు. మరికొన్ని వృక్షాలు కూడా నాటబడినవి. పూజ జరిగి ప్రసాదాలు పంచిపెట్టాక సభ ముగిసింది.

ఆంధ్ర వాణిజ్య సంఘం కార్యవర్గ సభ్యులు

మద్రాసు, జూలై 5: ఎం. కుప్పుస్వామినాయకరు, శ్రీ నూతక్కి రామశేషయ్య, జి. డి. ధర్మాధికారిగార్లు ఆంధ్ర వాణిజ్య సంఘం కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోబడ్డారు.

శ్రీ నార్ల వెంకటేశ్వరరావు గౌరవార్థం విందు

మద్రాసు, జూలై 4: ఆంధ్రప్రభ సంపాదకుడు శ్రీ నార్ల వెంకటేశ్వరరావుగారు స్విట్జర్లెండ్ వెళ్ళున్న సందర్భంలో ఆంధ్రప్రభ కార్యాలయోద్యోగులు నిన్న రాత్రి నెహ్రూ హోటల్లులో విందు చేశారు. నగరంలోని పత్రికారచయితలు పలువురు విందుకు వచ్చారు. రైతు పునరుద్ధరణ సంఘ ప్రతినిధులు కూడా హాజరైనారు.

నిషేధం

కరాచీ, జూలై 5: తూర్పు బెంగాలులో కమ్యూనిస్టుపార్టీని నిషేధించవలెనని ప్రభుత్వ ప్రకటన ... విషయాన్ని ... కమ్యూనిస్టుపార్టీ దేశశాంతికి ప్రమాదకరమని ప్రకటించింది.

ఆంధ్రనుంచి ఉప్పుడు బియ్యం కొనుగోలు

తిరుకొచ్చి ప్రభుత్వ నిశ్చయం

తిరువనంతపురం, జూలై 5: ఆంధ్ర, మధ్యప్రదేశ్‌లలోని వ్యాపారస్థులవద్ద 10 వేల టన్నుల ఉప్పుడు బియ్యం కొని తిరుకొచ్చికి తెప్పించేందుకు ఈ రాష్ట్రంలోని వర్తకులకు అనుమతి ఇవ్వటానికి తిరుకొచ్చి ప్రభుత్వం నిశ్చయించింది. ఈ విషయాన్ని ఇవ్వాళే వెల్లడిచేశాడు.

బెంగుళూరులో బియ్యం చక్కెర కార్డు పద్ధతి రద్దు

బెంగుళూరు, జూలై 5: బియ్యం, చక్కెర పంపిణీకి కార్డుపద్ధతిని తీసివేస్తూ మైసూరు ప్రభుత్వం ఇవాళ ఇక్కడ ఒక ప్రకటన చేసింది.

గతసంవత్సరం కంట్రోల్లురద్దయినప్పటినుంచి ఈ రెండుపదార్థాలు రేషన్ కార్డులమీద పంచబడుతున్నాయి. ఇటీవలనే బియ్యం నిల్వలు బాగా ఉండటంవల్లనయోజనునికి 16 ఔన్సుల బియ్యాన్ని ఇచ్చే ఏర్పాటును ప్రభుత్వం చేసింది.

కార్డులు చూపకుండానే, రేషన్ డిపోలనుంచి కావలసినంత, బియ్యం, చక్కెర కొనుక్కోవచ్చని ప్రభుత్వ ఉత్తర్వు స్పష్టపరిచింది.

చక్కెర ధరను పౌండు 1-3-6 నుంచి 1-2-6 లకు ప్రభుత్వం తగ్గించింది.

బెరియా దేశద్రోహి

పెట్రోవ్ నమ్మకం

మెల్బోర్న్, జూలై 5: దేశద్రోహనేరానికి మరణశిక్ష విధించబడ్డ సోవియట్ హోంమంత్రి బెరియాపట్ల తనకు అభిమానం వున్నమాట నిజమేననీ, అయితే అతడు తప్పుదారిలోకి దేశద్రోహిఅయినాడనికూడా తాను గుర్తించాననీ ఆస్ట్రేలియాలో తలదాచుకున్న సోవియట్ ఉద్యోగి వ్లాదిమిర్ పెట్రోవ్ నేడిక్కడ వెల్లడించారు.

రాయల్ కమిషన్ ఎదట గూఢచారి చర్యల విషయమై సాక్ష్యం ఇస్తూ పెట్రోవ్ ఈ అంశం తెలియజేశాడు.

తాను బెరియావర్గం వాడినని ఆరోపిస్తూ సోవియట్ రాయబారి మాస్కోకు పంపిన రహస్యఫిర్యాదును సంకేత ఉద్యోగి తనకు చూపించాడనీ, బెరియా శిక్షతరవాత రహస్యరక్షక పోలీసు శాఖలో చాలామందిని తొలగించటం జరిగిందనీ పెట్రోవ్ తెలియజేశాడు.

బుద్ధగయ నివాసి బౌద్ధమత స్వీకరణ

గయ, జూలై 5: బుద్ధగయ నివాసి భగవాన్‌దాస్ సైటీ గత బుధవారం నాడు బౌద్ధమతం స్వీకరించాడు. ఈయన హిందువుడు.

1202 వ సంవత్సరంనుంచి ఈ బుద్ధగయ నివాసులలో ఒక్క వ్యక్తికూడా బౌద్ధమతం స్వీకరించలేదు. తిరిగి 752 సంవత్సరాల తరువాత నేటికి ఈయన ఈ మతం స్వీకరించారు.

రెండు వేల ఐదువందల సంవత్సరాల క్రితం బుద్ధ భగవానుడికి జ్ఞానోదయమయిన పవిత్ర స్థలం ఇదే.

బెలూచీస్థానులో 50 మంది మరణం

కరాచీ, జూలై 5: బెలూచీస్థాన్‌లో సైరబ్‌కు 11 మైళ్ళ దూరంగా ఉన్న ఒక ప్రాంతంలో తీవ్ర వర్షాలవల్ల వచ్చిన వరదలవల్లనూ, పెద్ద పడిగండ్ల వానలవలనూ దాదాపు 50 మంది చనిపోయినట్లు వార్తలు వచ్చినవి. 500 కుటుంబాలు నిరాధారమైనవి.

సోంపేటలో అగ్నిప్రమాదం

36 ఇళ్లు దగ్ధం

సోంపేట, జూలై 3: మొన్న ఉదయం 11 గంటలకు యీ పట్టణంలో జాలారి వీధిలో అగ్ని ప్రమాదం సంభవించింది. ఆవీధిలో 19 ఇల్లు ప్రక్కనే ఉన్న హరిజన వీధిలో 17 ఇల్లు పరసురామప్రీతి అయినవి. నష్టం సుమారు 5 వేలవరకూ ఉంటుందని అంచనా.

బరంపురంనుంచి అగ్నిమాపక యంత్రాలు వచ్చి, మంటలు చల్లార్చారు.

తహస్సిల్దారు, సేల్సుటాక్సు ఆఫీసరుగారు, పంచాయతీ బోర్డు ఎగ్జిక్యుటివ్ ఆఫీసరుగారు, స్థానిక కాంగ్రెసువాదులు దుర్గా మహంతి దాసన్న గారు, వీరభద్రరావుగారలు, వర్తకులవల్ల రు. 101/-లు ప్రోగుచేసి, బాధితులకు బియ్యం, పప్పు ... చేసి, తలా 1 రూపాయ యిచ్చారు.

తూర్పుకృష్ణా కాంగ్రెసు కార్యవర్గ సమావేశం

బందరు, జూలై 2: తూర్పు కృష్ణా జిల్లా కాంగ్రెసు సంఘ కార్యాలయంలో జిల్లా కాంగ్రెసు కార్యవర్గ సమావేశం 10 వ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు జరుగుతుంది. ... సభ్యులు అందరూ తప్పక రావలసిందిగా కోరుచున్నామని ప్రధాన కార్యదర్శి మండలి వెంకట కృష్ణారావుగారు వ్రాస్తున్నారు.

ఆయుర్వేద వైద్యాభివృద్ధికి నిపుణుల సంఘం

కర్నూలు, జూలై 5: ఆంధ్రలో ఆయుర్వేద వైద్యవిధానం గురించి ప్రజలలో ప్రచారం చెయ్యడానికి గాను ప్రణాళికలను తయారు చేసే నిమిత్తం ప్రభుత్వం ఒక నిపుణుల సంఘాన్ని నియమించింది.

పన్నెండుమంది సభ్యులు గల ఈ సంఘానికి డాక్టరు ఎ. లక్ష్మీపతిగారు అధ్యక్షులు. మిగతా సభ్యుల పేర్లివి. డాక్టరు ఎమ్. విశ్వేశ్వరశాస్త్రి— మద్రాసులోని జాతీయ వైద్య కళాశాల ప్రిన్సిపాల్, శ్రీ ఎమ్. వెంకటశాస్త్రి - విజయవాడ, డాక్టరు కె. విష్ణువర్ధనరావు - విజయవాడ, పండిత శ్రీ నోరి రామశాస్త్రి - విజయవాడ, శ్రీ వ. సుబ్రహ్మణ్యశాస్త్రి - కేంద్ర జాతీయ మండలి సభ్యుడు - కాకినాడ, శ్రీ టి. వి. రామానుజస్వామి నెల్లిమర్ల (వయా) విజయనగరం; డాక్టరు వై. సూర్యనారాయణరావ్ - విజయవాడ; డాక్టరు డి. రంగాచార్లు - గుంటూరు; పండిత వై. శ్రీనివాసాచార్యులు - నెల్లూరు; కవిరాజ్ ఉరిటి సూర్యనారాయణ మూర్తి - విజయవాడ; ఎమ్. వి. రమణయ్యపాత్రుడు - (విశాఖపట్టణం) గారలు.

ఆయుర్వేదవైద్య విధానానికి విస్తృతమైన హోదా కలిగించడానికి ప్రభుత్వంతీసుకోనవలసిన చర్యలనుగురించీ, ఈ వైద్యవిధానంలో ఉపాధ్యాయులకూ, విద్యార్థులకూ శిక్షణ ఇవ్వడానికి వినియోగపడే కోర్సులనుగురించీ సలహాలు ఇవ్వవలసిందిగా యీ సంఘాన్ని ప్రభుత్వం అభ్యర్థించింది. ఈ కమిటీ విజయవాడలోగాని కర్నూలులోగాని సమావేశమవుతుంది. ఒక నెల లోగా తమ నివేదిక పంపించవలసిందిగా కూడా యీ సంఘాన్ని ప్రభుత్వం కోరింది.

రాజకీయ బాధితుల దరఖాస్తులు

రెవిన్యూమంత్రి హామీ

కర్నూలు, జూలై 4: అభ్యంతరాలు లేని చెరువు గర్భాలను తమకు ఖాయపరచాలని రాజకీయ బాధితులు పెట్టుకొన్న దరఖాస్తులను ప్రభుత్వం. పరిశీలిస్తుందని రెవిన్యూ మంత్రి కె. కోటిరెడ్డిగారు ఈవేళ పత్రికా విలేఖరులతో అన్నారు. ఈ సందర్భంలో ఆయన ఇలా చెప్పారు:

"శాశ్వతంగా ఇవ్వబడిన చెరువు గర్భాలలోని భూములను ఖాయపరచమని కోరుతూ పెట్టుకొనే దరఖాస్తులన్నింటినీ ప్రభుత్వానికి పంపించాలి. యీ విషయం నిర్ణయించే అధికారాలను రెవిన్యూ డివిజనల్ ఆఫీసరుకు గాని, తహసీల్దారుకు గాని ఇవ్వదలచుకోలేదు. కట్టలు తెగిన చెరువులను వదలి వెయ్యరాదని ప్రభుత్వంనిర్ణయించింది. ఈ రకం చెరువుల భూములలో నీళ్లు నిలవవుండేట్లు కనిపిస్తుంది. అందువల్ల డ్రెయినేజి సమస్యలు ఏర్పడుతున్నయ్. కాలువలకు సమీపంలోలేని భూములను సాగుచెయ్యడానికి చెరువులు ఉపయోగపడతయ్. తెగిపోయిన కట్టలున్న చెరువులు అనేక చెరువులను మరమ్మతు చేయిస్తున్నాం. కొన్నేండ్లకిందట కట్టలు తెగిన చెరువులు ఇంకా వందలకొద్దీ వున్నయ్."

అఖిల భారత వ్యవసాయ శాఖ మంత్రుల సమావేశం

కర్నూలు, జూలై 5: జూలై 12 వ తేదీనుంచి వారంరోజులపాటు శ్రీనగరులో జరుగుచున్న అఖిలభారత వ్యవసాయ శాఖమంత్రులు, రైతుల సమావేశంలో ఆంధ్రప్రభుత్వ స్థానిక పరిపాలన, వ్యవసాయశాఖలమంత్రి పి. తిమ్మారెడ్డిగారు పాల్గొంటారు.

ఈనెల 8 వ తేదీన తిమ్మారెడ్డిగారు ఇక్కడినుంచి బయలుదేరి శ్రీనగరుకు వెళతారు. ఆంధ్రనుంచి కొంతమంది వ్యవసాయదారులనుకూడా ఆయన తనతో తీసుకువెళతారు.

ఆ సమావేశంలో ఇతర విషయాలతోపాటు, వ్యవసాయదారుల ప్రయోజనాలకు రక్షణకల్పించి,వారే స్వయంగా మార్కెటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోడానికి అనుగుణంగా తగు చర్యలు తీసుకుంటారు.

ప్లానింగుమంత్రి డి. సంజీవయ్యగారుకూడా ఈనెల 14, 15 తేదీలలో ఆ సమావేశంలో పాల్గొంటారు. ఈనెల 9 వ తేదీన ఆయన ఇక్కడినుంచి బయలుదేరి శ్రీనగరు వెళుతున్నారు.

కాళహస్తి తాలూకాలో లారి యజమానుల సమ్మె

కాళహస్తి, జూలై 3: ఆంధ్ర, మద్రాసు రాష్ట్రాలలో కూడా లారీలపై పన్ను విధిస్తున్నందులకు నిరసన సూచకంగా చిత్తూరుజిల్లా లారీ యజమానుల సంఘ నిర్ణయాన్ని అనుసరించి, నిన్న టినుండి, కాళహస్తి తాలూకాలోని లారీలు నిలుపుదలచేసి, కాళహస్తి లారి యజమానుల అసోసియేషన్ కార్యాలయము ముందు, నిలపెట్టినారు. ... ప్రభుత్వమునకు, తంతి మూలముగా విజ్ఞప్తిచేశారు.

ఎక్స్‌ప్రెస్ రైలుకు 3-వ తరగతి పెట్టెలు

సెంట్రల్‌రైల్వే అధికారుల ఆమోదం

సికింద్రాబాద్, జూలై 8: 319 గౌన ఎక్స్‌ప్రెస్ రైలుకు వారానికి 3 రోజులు మూడవ తరగతి పెట్టెలు తగిలించటానికి సెంట్రల్ రైల్వే అధికారులు అంగీకరించారు. ఈ సదుపాయం ఎక్స్‌ప్రెస్‌లో ప్రతిరోజూ కలిగించటానికి గల అవకాశాన్ని అధికారులు ఆలోచిస్తున్నారట.

ప్రాంతీయరైలు ప్రయాణీకులసలహా సంఘ సమావేశంలో ఈవిషయం ప్రకటింపబడినదని తెలుస్తున్నది. డివిజనల్ ట్రాన్సుపోర్టు సూపరింటెండెంటు ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

రైలు స్టేషనులలో ప్రయాణీకుల సౌకర్యార్థం చేసిన సదుపాయాలకు సభ్యులు హర్షాన్ని తెలిపినట్లు తెలుస్తున్నది. (స్వ. వి.)

కాంగ్రెసు పార్టీనుండి శ్రీ లక్ష్మణ్ రాజీనామా

సికింద్రాబాదు, జూలై 6: హైద్రాబాదుశాసనసభ కాంగ్రెసుపక్ష సభ్యుడు కొండా లక్ష్మణ్ గారు పార్టీనుంచి రాజీనామా చేసినట్లు కాంగ్రెసువర్గాల ద్వారా తెలుస్తోంది.

కాంగ్రెసుసంస్థసభ్యత్వానికికూడా ఆయన రాజీనామాను పంపారు. (యు. పి. ఐ.)

ఆంధ్ర మెడికల్ కాలేజి, విశాఖపట్నం.

1954-55 సం||నకు కానిటరీ ఇన్‌స్పెక్టర్లకోర్సు:—

పై కోర్సుకు దరఖాస్తులు తీసుకొను ఆఖరు తేది 12-7-1954 వరకు పొడిగింపబడినది. డి. గోవిందరెడ్డి, ప్రిన్సిపాల్.

టెండరు నోటీసు

67,000 పౌల / స్తంభములు, ఒక్కొక్కటి 6' పొడవు 8" వ్యాసము కలిగి ఒకేసైజులో నుంచెగలవి, సప్లయిచేయుటకునిర్ణయించిన ఫారంలో సీలువేసిన టెండర్లు మద్రాసు కలెక్టరు వారిచే కోరబడుచున్నవి. టెండర్లు మద్రాసు కలెక్టరుగారి ఆఫీసులో 31-7-54 తేదీ సా|| 4 గంటల వరకు తీసికొనబడును. టెండరు ఫారము, టెండరు షరతులు, గల సెట్లు మద్రాసు కలెక్టరుగారి ఆఫీసు నుండి తీసికొనవచ్చును.

మద్రాసు కలెక్టరు.

తాడిపత్రి మున్సిపల్ హైస్కూలు

ప్రభుత్వం తీసుకోవాలని కౌన్సిలు విజ్ఞప్తి

తాడిపత్రి, జూలై 4: ఈమునిసిపాలిటీ ఆర్థికపరిస్థితి సంతృప్తికరంగా లేనందున మున్సిపలు హైస్కూలును ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని, పురపాలకసంఘంవారు క్రిందటి సోమవారం నాడు జరిగిన పురపాలకసంఘ సమావేశంలో తీర్మానించారు. హైస్కూలు ప్రధానోపాధ్యాయుని కోర్కె ప్రకారం 6వ ఫారంలోని ఆరు సెక్షనులను 4 సెక్షన్లకు తగ్గించారు.

1953-54 సంవత్సరమునకు కౌన్సిలర్ శ్రీ బి. వి. లక్ష్మన్నగారు 8-9-53 తేదీలోగా చెల్లించవలసిన 21-1-54న చెల్లించినందున, మద్రాసుజిల్లా మున్సిపల్ చట్టంలో 50 (1) సెక్షన్ ప్రకారం, కౌన్సిలర్ పదవికి అనర్హులైనాడని తెలుపుతూ, చిత్తూర్కు సెంట్రల్ రేంజి స్థానిక సంస్థల ఇన్ స్పెక్టరుగారు పంపిన నోటుచదివి, మీనాండు 5-6-53 న బొల్లు లక్ష్మన్నగారికి జారీచేయబడిన డిమాండు నోటీసు ఉద్దేశం సక్రమమైన పద్ధతిలో లేదు. కాబట్టి కౌన్సిలర్ పదవికి ఆయన అర్హత పోలేదని, పురపాలకసంఘంవారు అభిప్రాయపడుతూ, యిందుపై ఎలాటి చర్య అనవసరమని తీర్మానించారు.

పట్టణంలో సిమెంటు కాంక్రీట్ రోడ్డు ప్రజలకు లాభకరంగావున్నది 1920 సం॥ రం మద్రాసుజిల్లా మునిసిపాలిటీచట్టం 128(2) సెక్షన్ ప్రకారం ప్రభుత్వం చైయిర్మన్ కు నోటీసుపంపుతూ, యీనోటీసు అందిన నెలరోజులలోగా అనగా 17-6-54 లగాయతు ఒక నెల రోజులలోగా ప్రభుత్వానికి బాలుగోతంతు విరాళం క్రింద 49500 ఎందుకు కట్టకూడదో తెలుపవలసిందిగా కోరింది. ఆ నోటీసు సమావేశంలో చదువబడెను. సిమెంటు కాంక్రీటు రోడ్డు వేయుటకు ముందు, హైవేసు డిపార్టుమెంటువారుగాని, ప్రభుత్వం కాని యీ కౌన్సిలు ఆమోదం పొందలేదు గావ బలవంతముగాయింత మొత్తమును మున్సిపాలిటీపై మోపుట చట్టవిరుద్ధమని అభిప్రాయపడుతూ పురపాలకసంఘంవారు తీర్మానించారు ప్రస్తుతము మునిసిపాలిటీబడ్జెట్ చాలా లోటుగావున్నది. ప్రతినెల సిబ్బందికి సకాలంలో జీతాలు యిచ్చుటకుగూడ వీలుపడకున్నది కాని యీ విరాళాలు యీయ వీలుపడదు" అనికూడా పురపాలకసంఘంవారు తీర్మానించారు

సింహళ గవర్నర్ జనరల్ పదవి

బండార నాయకే ఆక్షేపణ

కొలంబో, జూలై 5: సింహళం సెంట్రల్ బ్యాంక్ గవర్నర్ ఎన్. యు. జయవర్ధనేని సస్పెండు చేయవలసిందిగా కోరుతూ ప్రధాని కొటేలవల గవర్నర్ జనరల్ లార్డ్ సోల్బరీకి లేఖను వ్రాశారు. బ్యాంకు గవర్నరు అధికారాలను, బాధ్యతలను గురించి ఒక విచారణ సంఘం నిర్ణయాలు చేయాలని కూడా నిర్ణయించబడ్డది. జయవర్ధనెమీద కూడా విచారణ జరుపబడుతుంది.

జయవర్ధనె విచారణ పూర్తి అయేవరకూ సింహళగవర్నర్ జనరల్ పదవికి సర్ ఆలివర్ గుణతిలకను నియమించ రాదని, నా యి దా పే యా ర ని ప్రతిపక్ష నాయకుడు బండారనాయకె నేడు పార్లమెంటులో ఒక తీర్మానానికి నోటీసు ఇచ్చారు. దానిపై చర్చకు స్పీకర్ అంగీకరించారు.

పాఠశాలల్లో పిల్లలకు మధ్యాహ్న భోజనవసతి

ద్వితీయ ప్రణాళికలో ఏర్పాట్లు చేయాలని

పౌష్టిక ఆహారసలహా సంఘ సిఫార్సు

కూనూరు, జూలై 8: బడికి వెళ్ళే పిల్లలకు మధ్యాహ్నంపూటలలో బడిలోనే భోజన సదుపాయాలు ఏర్పాటుచేసే కార్యక్రమాలకు రెండవపంచవర్ష ప్రణాళికలో ముఖ్యస్థానం ఇవ్వడం అవసరమని కూనూరులో సమావేశమైన పౌష్టికాహార సలహాసంఘంవారు గట్టిగా సిఫార్సు చేశారు.

భారతవైద్య పరిశోధన సంఘానికి చెందిన ఈ ఆహార సలహాసంఘంవారు ఇక్కడ జూన్ 9వ తేదీనుంచి జూలై 8 వరకూ సమావేశం జరిపారు.

దేశంలో వివిధ ప్రాంతాలనుండి, పౌష్టికాహారపరిశోధన శాస్త్రజ్ఞులు అనేకులు ఈసమావేశంలో పాల్గొన్నారు.

భారత ఆరోగ్యశాఖ డిప్యూటీ డైరెక్టరు జనరల్ టి. సి. పూరీ, వైద్య పరిశోధ సంఘ కార్యదర్శి డా॥ సి. జి. పండిట్, ప్లానింగ్ కమిషన్ తరఫున డా॥ టి. ల క్ష్మనారాయణన్, ప్రపంచ ఆరోగ్య సంస్థనుంచి డా॥ ఓ. లెరో, సాంకేతిక సహాయ సంఘసభ్యుడు ఇ. ఎఫ్. వార్నర్ ప్రభృతులుకూడా హాజరయ్యారు.

పిల్లలకు పోషక ఆహారం

దేశంలో పసిపిల్లలకూ, బాలబాలికలకూ నేడు లభ్యమౌతున్నది సౌష్టవంతూర్ప ఆహారం కాదు.

నేటి బాలబాలికలు ఇటువంటి దర్బలాహారాన్ని తినడంవల్ల దేశంలో ఆరోగ్యపరంగా ఎంతహాని సంభవిస్తున్నదో ఎంతమంది అటువంటి నిస్సారమైన ఆహారం తిని గడుపుకుంటున్నారో, ఆరోగ్యపరంగా దీని ప్రభావం ఎంతవరకూ ఉన్నదో తెలుసుకోడానికి, ప్రాతిపదికగా, మొదట దేశంలోని వివిధ ప్రాంతాలలో సమానా పరిశోధనలు జరిపివివరాలు సేకరించడం అవసరమని ఈసంఘంవారు సిఫారసుచేశారు.

బడులలో భోజనాలు

బడులలో మధ్యాహ్న వేళలలో పిల్లలకు పుష్టికరమైన భోజనాల ఏర్పాటు చేసేవిషయంకూడా వీరు ప్రత్యేక శ్రద్ధతో పరిశీలించారు.

ఈ సందర్భంలో కేంద్రప్రభుత్వ ఆరోగ్యశాఖోద్యోగి డా॥ కె. మైత్రా ఈ విషయమై ఒక మెమొరాండం సమర్పించారు.

ఏ ఏ ప్రాంతాలలో ఇప్పుడు మధ్యాహ్న భోజనవసతులు ఏర్పాటు చేస్తున్నదీ సవివరంగా ఇందులో ఆయన పేర్కొన్నారు. ఈ ఏర్పాటులను రామరాను పటుతరం చేసి, క్రమేపి ఇతరప్రాంతాలకు విస్తరింపచేయడానికి బదులుగా అనేకప్రాంతాలలో దీనికి స్వస్తి చెప్పుతున్నారనీ ఈ మెమొరాండం తెలియచేసింది.

బడిపిల్లలకు కాస్త సౌష్టవం కూర్చే ఆహారం లభింప చేయడం అత్యవసరమైన విధిఅనీ, దీన్ని ఇలా నిర్లక్ష్యం చేయడంవల్ల భవిష్యత్తులో ప్రజారోగ్యానికి ఇది హాని చేస్తుందనీ పౌష్టికాహార సలహా సంఘంవారు అభిప్రాయపడ్డారు.

బడులలో పిల్లలకు ఎటువంటి ఆహారం ఏయే పదార్థాలతో పెట్టవలసింది, ఈ కార్యక్రమాలకు ఎంత ఖర్చు అయేదీ మొదలైన వివరాలు సమగ్రంగా సేకరించడానికి ఈ సంఘంవారు నిశ్చయించారు

రెండవ పంచవర్ష ప్రణాళికలో వీటికి ముఖ్యస్థానం ఇవ్వాలని సిఫార్సు చేశారు.

జనాభా : ఆహారం

ఆహారంలో పోషక పదార్థాలు తగ్గిపోవడానికిగల కారణాలూ, ఎక్కువ కాలం నిలవ చేయడంవల్ల వాటిల్లే నష్టాలూ ముఖ్యంగా క్రిములకు గురి అవడం మొదలైనవాటిపై కేంద్ర ఆహార పరిశోధన కేంద్రవారు జరిపిన ప్రయోగాలనూ ఫలితాలనూ యీ సమావేశంలో పరిశీలించారు.

ఆహార పదార్థాలు నిలవ చెయ్యడంలో అవకతవక పదార్థలు నివారించి నష్టం తగ్గించడానికి యీ ప్రయోగాల వల్ల దోహదం జరగగలదని భావించబడింది.

కొన్ని జపాను వర్గాలవారు చెప్పిన విషయాలు ఆధారంగా, వరి అన్నానికి జనాభా పెరుగుదలకీ సంబంధం ఉన్నదనే సూచనలను ఈ సంఘంవారు పరిశీలించారు.

...

(బ్రాంచి: ... R.S.)

గోవధ నిషేధం

భారత హోం మంత్రి శ్రీ కట్జూ సలహా

గుంటూరు, జూలై 5: సంస్కృత సమ్మేళన ప్రారంభోత్సవ సందర్భమున 'గోవధనిషేధ' విషయంలో భారత ప్రభుత్వ హోంశాఖామంత్రి డా॥ కైలాస్ నాథ్ కట్జూ గారికి సమర్పించబడిన సన్మానపత్రమునకు సమాధానంగా డా॥ కట్జూగారు యిలా సలహా యిచ్చారు.

"అవసరమైన శాసనాలు తిరువాతి నిదానంగా చేయబడతవి. కాని యీ విజ్ఞప్తి సంతకం చేసిన 5000 మంది సౌరులు తగిన ప్రచారం చేస్తే గోవధ దానంతట అదే నిషేధింపబడుతుంది కదా. కసాయి దుకాణానికి పోయి విచారిస్తే అచ్చటికి వచ్చే గోవులలో ఎక్కువభాగం హిందువులవే అని సమాధాన మిస్తారు. చిక్కిపోయి పనికిరాక పోయినవనే కారణానో, రోగిష్టివైనవనే కారణానో, యింక పాలివ్వటంలేదు, ప్రయోజనం లేదనే కారణానో హిందువులే చాలామంది ధనకాంక్ష వల్ల అమ్ముతున్నారు. ప్రతికసాయివాడు కొంటున్నాడు. అందువల్ల హిందువులంతా గోమాత మీదవున్న పూజ్యభావం వల్ల అట్టిగోవులను అమ్మకుండా తగిన శ్రద్ధ తీసుకొన్నట్లయితే అందుకు యింత ఆందోళన చేయ నక్కరలేదు. గోవధ మాన్పబడుతుంది. అందువల్ల హిందువులంతా ప్రతినబూని కృషి చేయండి. ప్రభుత్వంవారీ విషయం ఆలోచిస్తున్నారు." స్వ.వి.

గుంటూరుపట్టణ ప్రెస్ పనివారల సంఘం

...

గోహత్యా నిరోధక సమితి

కాశీ కృష్ణమాచార్యులు గారు అధ్యక్షులుగా గుంటూరులో ఏర్పాటు

...

ఉద్యోగ వార్తలు

...

వేరుశనగ ఎగుమతి సౌకర్యం

ప్రభుత్వానికి కమలాపురం తాలూకా రైతుసభవిజ్ఞప్తి

కమలాపురం, జూలై 4: వానుము గుత్తి గ్రామంలో మొన్న బుధవారం నా జరిగినదు యీ తాలూకా రైతు మహాసభలో వేరుశెనగపంటకు ఎగుమతి సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

సభకు శ్రీ ఎన్. శివరామిరెడ్డిగారు అధ్యక్షతవహించారు. తాలూకాలోని అన్ని ఫిర్కాలనుంచి 105 మంది ప్రతినిధులు వచ్చారు.

ఐదుకల్లు సదాశివన్ గారు ప్రారంభోపన్యాసం చేస్తూ, రైతులు యీనాడెదుర్కొంటున్న యిబ్బందులను, వివరించారు. ప్రభుత్వం రైతాంగంపై విధించదలచిన కొత్త పన్నులను తీవ్రంగా ప్రతిఘటించాలని హెచ్చరించారు. అప్పులపై మారిటోరియం ప్రకటిస్తామని ఒకవంక చెబుతూనే, ఋణాల వసూళ్ళకు ప్రభుత్వం తమ అధికార్లను ఉసికొల్పుతున్నారని ఆరోపించారు. బంజర్ల పంపకంలో భూస్వాముల ప్రయోజనాలను కాపాడుటకు ప్రభుత్వం పూనుకొంటున్నదని విమర్శించారు. "మన రాష్ట్రం ప్రస్తుత దుస్థితినుండి బయటపడి సుభిక్షం కావాలంటే, వెంటనే ...

...

క్రీడారంగం

నాటింగ్‌హాం టెస్ట్‌లో ఇంగ్లండ్ విజయం

ఇన్నింగ్స్ తేడాతో పాకిస్థాన్ ఓటమి

నాటింగ్‌హాం, జూలై 6: ఇంగ్లండ్, పాకిస్థాన్‌ల రెండవ టెస్ట్ క్రికెట్ పోటీలో వాలుగోనోజయిన ఈ వేళ ఇంగ్లండు ఘనవిజయాన్ని సాధించింది. మొన్నటికి 212 పరుగులు జనకబడివున్న పాకిస్థాన్ జట్టులో మిగిలిన వారిని ఈ వేళ గంట ము ప్పావులో ఇంగ్లండ్ అవుటు చేసి, ఇన్నింగ్స్ పైన 129 పరుగుల తేడాతో ఓడించింది.

మొదటి ఇన్నింగ్స్‌లో పాకిస్థాన్ 401 పరుగులు వెనకబడి ఫాలోఆన్ అయింది.

మొదటిఇన్నింగ్స్ పాకిస్థాన్-157 (అపిల్యార్డ్ 51కి5), ఇంగ్లండ్ 558 (63 డిక్లేర్, కాంప్టన్ 278, సింప్సన్ 101); రెండవ ఇన్నింగ్స్— పాకిస్థాన్ - హనీఫ్ (ఇవాన్స్, స్టేథం) 51, అలీం ఉద్దీన్ (స్టాదం) 8, వకర్ హాసన్ (ఇవాన్స్, స్టాదం) 7, మక్సూద్ (స్టాదం, అపిల్యార్డ్) 69, ఇంతియాజ్ (వార్డిల్) 28, కర్దార్ (గ్రేవ్నీ, వార్డిల్) 4, ఫజల్ మహమూద్ (స్టాదం) 36; ఘజలీ (స్టాదం, బెడ్సర్) 14, అస్లాం (షెపర్డ్, అపిల్యార్డ్) 18, ఖాన్‌మహమ్మద్ (కాంప్టన్, వార్డిల్) 8, ఖలీద్ హాసన్ (అవుటుకాలేదు) 7, ఎక్స్‌ట్రాలు 7, మొత్తం 272.

బౌలింగ్ - బెడ్సర్ 63 కి 2, స్టాదం 66 కి 3, అపిల్యార్డు 72 కి 2, వార్డిల్ 44 కి 3 వికెట్లు తీసుకున్నారు.

పాకిస్థాన్ ఇంత దెబ్బతినటానికి కారణం అతిశీతల వాతావరణమేనని భావించబడుతున్నది.

50 గంటల సేవ నిర్విరామంగా సైక్లింగ్

తిరుపతి, జూలై 4: శివకాశీ వాస్తవ్యుడు ఎస్. దురైస్వామి 50 గంటలు నిర్విరామ సైకిల్ స్వారీకి ఇక్కడ ఉపక్రమించి నిన్న జయప్రదంగా పూర్తిచేశాడు. అతడిని ఊరంతా ఊరేగించారు. (స్వ. వి.)

ఆంధ్ర ఒలింపిక్ సంఘ విజ్ఞప్తి

ఆంధ్ర ఒలింపిక్ సంఘాధ్యక్షుడు దండమూడి రాజగోపాల్ గారు ఈ విధంగా ప్రకటిస్తున్నారు.

విజయవాడ జూలై 5: భారత ఒలింపిక్ అసోసియేషనుచే ఆంధ్ర ఒలింపిక్ అసోసియేషను యీ సంవత్సరము గుర్తించబడినందున, ఆంధ్రరాష్ట్రమునందు వ్యాయామ ప్రవీణులను ఎన్నుకొని భారత వ్యాయామ క్రీడలకు పంపు అధికారము చేకూరినది. ఆంధ్ర ఒలింపిక్ అసోసియేషనుకు అనుబంధ ...

...

కాకినాడ

...

రేడియో

గురువారం, జూలై 8

విజయవాడ

...

గీతావళి-శ్రీరంగం గోపాలరత్నం 7-30 ఆంధ్రుల జీవితముపై భాగవతి ప్రభావము (ప్రసంగం) 7-45 గానసుధ (రి) 8వి హెచ్. కనకదుర్గాంబ-వీణ 8-30 చీరాల వెంకటేశ్వర్లు, 9 ఆంగ్ల వా. 9-15 గీతావళి-శ్రీరంగం గోపాలరత్నం 9-30 (రి) 10-ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)

ఉ॥ 6-55 స్వాగతం 7 వాద్య సమ్మేళనము 7-15 తమిళ వా. 7-30 ఎస్. పట్టాభిరామన్. 8 ఆంగ్ల వా.

మ॥ 12-30 మా॥ పాఠశాల (రి) 1 మహిళామండలి ఛాయానిక. (సేకరణ) మంగాదేవి కథానిక మాలతీచందూర్ పెండ్లి ముచ్చటలు—శ్రోతల అనుభవాలు 1-30 (రి) 1-40 హిందీలో వా. 1-50 (రి) 2 తమిళమున వా. 2-10 బి వలె 2-15 ఉ॥ పాఠశాలకు (రి).

సా॥ 4 ప్రా॥ పాఠశాలలకు (రి) 4-30 పాశ్చాత్య సంగీతం 5-30 కె. ఎల్. జగన్నాథం-నాదస్వరం. 6 ఆంగ్లమున వా. 6-15 ప్రాంతీయ వా. (రి) 6-25 సీతారామమూర్తి 7 క్రికెట్ వ్యాఖ్యానం (రి) 7-15 తమిళమున వా. 7-30 క్లారినెట్ 7-45 బి వలె 8-15 రాగం, తానం పల్లవి—కొవలూర్ మీనాక్షీ సుందరంపిళ్ళై (గా) టి. ఆర్. పాప (వ)-రాగం తోడి 9 ఆంగ్లమున వా. 9-15 ఆంగ్ల ప్రసంగం 9-30 గోపాల్ మిశ్రసారంగి అహోభిలాల్-తబ్లా 10 పాశ్చాత్య సంగీతం (రి) 10-30 ప్రసారసమాప్తి.

మద్రాస్ (బి)

ఉ॥ 7 తెలుగున వా. 7-15 (రి) 7-30 ఎ వలె

మ॥ 12 కార్మికుల కార్యక్రమం 12-30 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు. 1 (రి). 1-30 ఆంగ్ల వా. 1-40 (రి). 1-50 తెలుగున వా. 2 ఢిల్లీబా. 2-15 ఉన్నత పాఠశాల విద్యార్థులకు.

సా॥ 4 ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు. 4-30 ఎ వలె. 6-15 ప్రాంతీయ వా. 6-25 సఖిరావె సభ.రజని. 6-30 గ్రామ కార్యక్రమం. 7 తెలుగున వా. 7-15 గీతావళి- శ్రీరంగం గోపాలరత్నం. 7-30 విజయవాడ వలె. 7-45 (రి). 8 కేరళదేశ జానపద గీతాలు. 8-15 ఎ వలె. 9 లయచిత్రం-మిశ్రజాతి ఝంపెతాళము- నిర్వహణ: నిలయ విద్వాంసులు. 9-45 పద్యనాటక (తమిళం). 10 శ్రోతలుకోరిన పాటలు (రి). 10-30 ప్రసారసమాప్తి.

హైదరాబాదు

ఉ॥ 6-55 స్వాగతం. 7 తెలుగు వా. 7-15 కె. ఆర్. సుబ్రహ్మణ్య అయ్యర్. 7-45 భజన్, 8 ఆంగ్ల వా. 8-30 యశోదాబాయి, ఖయాల్.

మ॥ 12-30 ఖవాలీ (రి). 12-50 మరాటీ వా. 1 స్త్రీ సంసార్. 1-45 వేణునాదం (రి). 1-50 తెలుగున వా. 2 పాఠశాల కార్యక్రమం.

సా॥ 5-30 ఖయాల్, 5-45 గీత్, 6 సాహిత్య కార్యక్రమం (ఉర్దూ), 6-30 శేకం అక్ తార్ (రి), 6-40 స్థానిక ప్రకటనలు, 6-45 గ్రామసీమ, —విశ్వనాథ్! ధూమ (ప్రసంగం), 7 తెలుగున వా, 7-15 గ్రామసీమ, కేరువాలు (ప్రసంగం), 7-45 కన్నడ వా, 8 ప్రసంగం (హిం), 8-15 ...

...

తాడేపల్లి గూడెంలో ధాన్యం బియ్యం ధరలు

తాడేపల్లి గూడెం, జూలై 4: ఈవేళ యిక్కడి ధాన్యం, బియ్యం ధరలు యీ విధంగా ఉన్నవి.

ధాన్యం : (166 పౌన్లు బస్తా)

అక్కుళ్ళు	20-0-0
గరికసన్నాలు	18-4-0
నల్లార్లు (దాళ్వా)	16-4-0
కృష్ణకాటుకలు	20-8-0
సన్నకృష్ణకాటుకలు	21-0-0
బంగారుతీగలు	22-0-0
కిచిలీసాంబాలు	21-8-0

బియ్యం (164 పౌన్లు బస్తా)

అక్కుళ్లు	రు. 29-8-0, 29-12-0
గరికసన్నాలు	26-12-0
కృష్ణకాటుకలు	32-0-0
సన్నకృష్ణకాటుకలు	32-8-0
కిచిలీసాంబాలు	33-0-0

బియ్యం : (యెగుమతి) సంచితో ప్యాకు 164 పౌన్లు ఇతరరాష్ట్రాలకు సర్‌చార్జీ సేలుటాక్సు సహా

అక్కుళ్లు	33-0-0
గరికసన్నాలు	29-4-0
నల్లార్లు(దాళ్వా) ఎర్రవి	27-0-0
కృష్ణకాటుకలు	36-8-0
సన్నకృష్ణకాటుకలు	36-12-0

ఉప్పుడు బియ్యం: (యెగుమతి) సంచితో ప్యాకు 164 పౌన్లు ఇతరరాష్ట్రాలకు సర్‌చార్జీ, సేలుటాక్సుతో సహా

గరికసన్నాలు	32-8-0
నల్లార్లు (దాళ్వా)	30-12-0

మదరాసు ధరలు

మదరాసు, జూలై 6: బంగారు-వెండి నేటి మధ్యాహ్నం 1 గంటకు సవరను 1-కి ఎడ్వర్డుబొమ్మ సేల్సుటాక్సుతో సహా రు. 57-12-0

పెట్లాబంగారం తులం	రు. 85-10-0
మూడ బంగారు	రు. 84-8-0
సీమవెండి తులం100కి రెడి	రు. 155-8-0
చిల్లర ధర	రు. 1-10-0

వేరుశనగ

(581 పా॥ 1-కి ఎక్సుపోర్టు గిడ్డంగులు మిషిన్-సేల్సుటాక్సుతో సహా) రు. 140-143-0-0

వేరుశెనగనూనె ఎక్సుపెల్లర్ బిలో 8% (500పా.) రెడి చిల్లరధర	రు. 271-0-0

బెంకాయనూనె (37½ పౌనులు)

అంబుమార్కు	రు. 29-4-9
ఎం. ఎస్. బ్రాండ్ డబ్బా	29-4-0
రాజా బ్రాండ్	రు. 28-4-9

పంచదార

ఫారెక్సా (224 పా).	84-0-9
పుడుయార్లు (2 అంచరు)	88-8-9
ప్యారీ	86-0-9

బొంబాయిమార్కెట్

బొంబాయి, జూలై 6: ఇవాళ బొంబాయి వెండి బంగారు మార్కెట్

వెండి (100 తు.)	158-12-0
బంగారం (1 తు.)	84-7-0
సావరిన్	57-0-0

కలకత్తా మార్కెట్ ధరలు: 152-10-0 84-2-0; 57-0-0.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 1, Thambu Chetty St., Madras.